# పది సంవత్సరాల్లో ప్రత్యేక హెూదా తెస్తా

### ఆంధ్ర ప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి


మాట్లాడుతున్న వైయస్ షర్మిలరెడ్డి

**శ్రీకాళహస్తి,మేజర్‌న్యూస్:** రాష్ట్రానికి పది సంవత్సరాలు ప్రత్యేక హెూదా తీసుకు వస్తానని ఆంధ్ర ప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి తెలిపారు, శ్రీకాళహస్తి పట్టణంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ వేరే వారి మండపము వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం, వైఎస్ఆర్ పార్టీ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆ పార్టీలను ఓడిం చి హస్తం గుర్తుకు ఓటెయ్యాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొస్తానని తెలిపారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని ఎమ్మెల్యేలు, ఎంపీలు ధనా జనేయంగా పనిచేస్తున్నారని తెలిపారు, శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మె ల్యే అభ్యర్థిగా పి రాజేష్ నాయుడును పరిచయం చేశారు. తిరుపతి పార్ల మెంటు సభ్యులుగా డాక్టర్ చింతా మోహన్ ని గెలిపించాలని కోరారు, సిపిఐ, సిపిఎం పార్టీలు నాయకులు పాల్గొన్నారు, పట్టణం అంబేద్కర్ విగ్రహానికి వైయస్ షర్మిల రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.

సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 15 ఏప్రిల్ 2024 | పేజీలు 15

### అన్ని వర్గాల హక్కులను రాజ్యాంగం ద్వారా కాపాడిన

# గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

### జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**
డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజల హక్కులను కాపాడిన గొప్ప వ్యక్తిని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం,జిల్లా ఎస్పీ విజయ్ మణికంఠ ఛందోలు.డి ఆర్ ఓ.బి.పుల్లయ్య, సాంఘిక సంక్షేమ శాఖ డి డి. డాక్టర్ రాజ్యలక్ష్మి, నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ జె. అరుణ, దళిత,గిరిజన సంఘాల నాయకులతో కలసి భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ గారు అన్ని వర్గాల ప్రజలకు చెందిన గొప్ప వ్యక్తి 133వ జయంతి ఉత్సవం జరు పుకోవడం అందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉం ద న్నారు.మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్యం దేశంగా వర్ధిల్లుతు ఒదంటే దానికి ముఖ్యమైన వ్యక్యి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు.

మిగతా 2 లో



# ఎన్నికల నియమావళి ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు

### సీజ్ చేయబడిన రూ. 35.58 లక్షల నగదును విడుదల

### కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్



**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్**
సాధారణ ఎన్నికలు లోక్ సభ శాసన సభ 2024 షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై అందిన వివిధ ఫిర్యాదుల పరి ష్కారం కొరకు చర్యలు తీసుకున్నామని సదరు నివేదికను కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ ఆదివారం తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోందని, అందులో భాగంగా ఆదివారం మధ్యాహ్నం వరకు నివేదికల మేరకు ప్రింట్ మీడియా ద్వారా 253 ఫిర్యాదులు అందగా 251ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది, మిగిలినవి పురోగతిలో వున్నా యి. కంప్లైంట్ మానిటరింగ్ యా ప్, సీఈవో ద్వారా 47 ఫి ర్యా దులు అందగా 47 ఫిర్యాదుల నుపరిష్కరించడం జరి గింది.ఎఫ్ .ఎస్ .టి.,ఎస్.ఎ స్.టి.,పోలీసుఎన్ఫోర్స్మెంట్ టీ మ్స్‌ద్వారా చేపట్టిన సీజర్ మేనే జ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి ను ండి ఇప్పటి (14-04-20 24) వరకు జిల్లా వ్యాప్తం గా రూ.67.81 లక్షలు మేర నగదు,4713 లీటర్లు విలువ

మిగతా 2 లో

### వైకాపా నాయకులకి

## అంబేద్కర్ అంటరానివాడయ్యాడా..?



**కోట,మేజర్ న్యూస్**
అధికార వైసిపి నాయకులు మాత్రం కనీసం అంబేద్కర్ కు నివాళు లర్పించకపోవడం అంబేద్కర్ పట్ల వారికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని పట్టణంలో ఆదివారం పెద్ద ఎత్తున గుసగుసలు వినిపిస్తున్నాయి.

మిగతా 2 లో

## ఆరణి సతీమణి ముమ్మర ప్రచారం


ప్రచారంలో పాల్గొన్న అరణి సతీమణి సత్యవతి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం బిజెపి బలపరిచిన ఉమ్మడి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు సతీమణి సత్యవతి తిరుపతిలో ముమ్మరంగా ప్రచారం చేప ట్టారు. మేలో జరుగునున్న ఎన్నికలలో తన భర్త ఆరణి శ్రీని వాసులును గెలిపించాలని, కోరుతూ ఆదివారం బాబు జగ్జీ వన్ రామ్ పార్కు ఆవరణలోని మహిళా వాకర్స్ తో మమే కమై గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థి ంచారు. ఈ సందర్భంగా ఆరణి కుటుంబ సభ్యులందరూ పాల్గొని గాజు గ్లాసు గుర్తుపై వాకర్స్ కు అవగాహన కల్పి ంచి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్, బెల్లంకొండ సురేష్ యశోద, కో కిల పాల్గొన్నారు.


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న వంగవీటి రాధా

### సామాన్య పేద ప్రజల మధ్య జరిగే ఎన్నికల్లో

# కూటమి అభ్యర్థులను గెలిపించండి

### కాపు నేత వంగవీటి రాధా పిలుపు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** సామాన్య పేద ప్రజల మధ్య జరిగే ఎన్నికలో టిడిపి జనసేన బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర కాపు నేత వంగవీటి రాధా పిలుపునిచ్చారు. ఆదివారం చిత్తూరు నగరానికి బలిజ సంఘం ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన వంగవీటి రాధాకు చిత్తూరు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు గురజాల జగన్మోహన్, దగ్గుమళ్ల ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యే ఏ ఎస్ మనోహర్, మాజీ మేయర్ కటారి హేమలత, బలిజ సంఘం నేతలు ఓఎం రామదాసు, రామమూర్తి, కాజూరు బాలాజీ, వినాయక బాలాజీ, డీకే బద్రినారాయణ, కాజూరు రాజేష్, అర్ ఎస్ ఎల్ ఎస్ సుబ్బా, గుర్రప్పనాయుడు, కిషోర్, గోపీలు మురకంబట్టు వద్ద పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి, భారీ బైక్ ర్యాలితో ఘనస్వాగతం పలికారు. అనంతరం నాగయ్య కళాక్షేత్రంలో ఉన్న శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, దర్గా సర్కిల్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు

మిగతా 2 లో

### సీఎం జగన్మోహన్ రెడ్డిని..

## కుట్రలు, కుతంత్రాలతో ఎదుర్కోవాలనుకోవడం మూర్ఖత్వం

### దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్

### తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి


ర్యాలీలో పాల్గొన్న మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్**
విజయవాడ చేరుకున్న "మేమంతా సిద్ధం" బస్సు యాత్రలో సీఎం జగన్ మోహన్ రెడ్డిపై దాడి చేయటాన్ని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సీఎం జగన్ పై జరిగిన దాడిని రాష్ట్ర ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారు.. టీడీపీ, మిత్రపక్షాలకు ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పనున్నారని పేర్కొన్నారు.

2లో..

## ఐదేళ్ల అరాచక పాలనను అంతం చేద్దాం

### సూళ్లూరుపేట టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ


మాట్లాడుతున్న నెలవల విజయశ్రీ

**నాయుడుపేట,మేజర్ న్యూస్**
గత ఐదు సంవత్సరములుగా జగన్మోహన్ రెడ్డి సాగించిన అరాచక పాలన పట్ల విసిగిపోయిన ప్రజలు నారా చంద్రబాబు నాయుడు సమర్థత పట్ల ఆకర్షితులై హత్య దేశం పార్టీలోకి చేరుతున్నారని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట మండలం మర్లపల్లి పంచాయతీ నుండి25 కుటుంబాలు

మిగతా 2 లో

## అన్ని వర్గాల హక్కులను రాజ్యాంగం ద్వారా కాపాడిన గొప్ప వ్యక్తి

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

అన్ని వర్గాల హక్కులను రాజ్యాంగం ద్వారా కాపాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి భారత రాజ్యాంగాన్ని రక్షించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్క దళితులకు గిరిజనలకే కాకుండా బడుగు బలహీన వర్గాల ప్రజలకు చెందిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారని తెలిపారు. వారి ఆశయాలను గుర్తు చేసుకుంటూ బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి సంక్షేమానికి పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. అంబేద్కర్ రక్షించిన రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాల వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, బడుగు బలహీన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించడం తద్వారా ప్రతి ఒక్కరూ ఏదోఒక రూపంలో వ్యక్తిలబ్దిపొందుతున్నారని తెలిపారు. అంబేద్కర్ రక్షించిన రాజ్యాంగం ఇంకా 200 వదల సంవత్సరాల వరకు ఆములలో వుండేవిదంగా రక్షించడం జరిగిందన్నారు,భారత రాజ్యాంగాని ఆదర్శంగా తీసుకొని ఇతర దేశాల్లో వారు కూడా రాజ్యాంగాన్ని రక్షించుకోవడం జరిగిందన్నారు. అంబేద్కర్ సూచించిన మార్గంలో ఆయన ఆశయాలను నెరవేస్తు ముఖ్యంగా నేటి యువత రాబోయే మే 13 న జరగనున్న పోలింగ్ రోజు చిత్తూరు పట్టణం లోని ఓటు హక్కు కలిగిన ప్రజలందరూ పోలింగ్ కేంద్రాల కు వచ్చి నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకొవాలన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా చిత్తూరు పట్టణం,దర్గా సర్కిల్ నందు ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దర్గా సర్కిల్ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ,డి ఆర్ ఓ,దళిత,గిరిజన సంఘాల తో కలసి దర్గా సర్కిల్ నుండి ర్యాలీ ఎమ్మెస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ సాగింది.ఈ కార్యక్రమంలో ,గృహ నిర్మాణ సంస్థ పి డి.పద్మనాభం, పోలీస్ శాఖ నుండి ఏఎస్పీ,డి ఎస్ పి,సి ఐ, ఎస్ ఐ లు, సాంఘిక,మరియు గిరిజన సంక్షేమ శాఖ ల సిబ్బంది డివిఎంసి సభ్యులు, బాబు,రాజ్ కుమార్, డేవిడ్, దేవరాజులు, చెంగయ్య,రవి, మురగయ్య, దనంజయరావు, దామోదరం, దళిత గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం జగన్మోహన్ రెడ్డిని..

# కుట్రలు, కుతంత్రాలతో ఎదుర్కోవాలనుకోవడం మూర్ఖత్వం



జగన్మోహన్ రెడ్డి ప్రభంజనాన్ని కుట్రలు, కుతంత్రాలతో ఎదు ర్కోవాలనుకోవడం మూర?త్వం అని తెలిపారు. సీఎం జగన్ ను భౌతికంగా గాయపరచవచ్చు కానీ, ఆయన ప్రజల గుండెల్లో కట్టుకున్న అభిమానాన్ని ఎవరూ దాడి చేసి దూరం చేయలేరని స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయన ఎడమ కన్ను పైభాగంలో బలమైన గాయం కావడంతో రక్తం కారగా, ఇది ముమ్మాటికీ ప్రతిపక్ష పార్టీల కుట్రేనని ఆరోపించారు. ఆదివారం తిరుపతి జిల్లా చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగన్ పై జరిగిన హత్యాయత్నానికి నిరసనగా శాంతియుతంగా కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాలు చంద్రగిరి, తిరుపతి రూరల్, రామచంద్రాపురం, పాకాల, చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాలెం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అబిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి లక్ష్మీ, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మేమంతా సిద్దం' బస్సు యాత్రకు ప్రజల నుంచి వస్తున్న ఆధరణ చూసి ఓర్వలేకే ప్రతిపక్ష పార్టీలు దాడికి యత్నించాయని దుయ్యబట్టారు. సీఎం బాధను పంటి బిగువన భరిస్తూనే సీఎం వైఎస్ జగన్ ప్రజలకు అభివాదం చేసిన వైనం.. ఆయన మొక్కవోని ధైర్యం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల్లో నాయకుడు పట్ల మరింత విశ్వాసం పెరిగిందన్నారు. దాడి చేయించుకోవాల్సిన దుస్థితి సీఎం జగన్ కు లేదన్నారు. సీఎం జగన్ పై దాడిని హైడ్రామా అన్న వారు బుద్ధి హీనులని ఆరోపించారు. ఇటువంటి పరిణామాలు పునరావృతమైతే ప్రతి కార్యకర్త జగనన్న సైనికుడవుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. చంద్రగిరి టవర్ క్లాక్ నుంచి హైవే వరకు కొవ్వత్తుల ర్యాలీ జోరుగా సాగింది. రహదారి మొత్తం జనంతో కిటకిటలాడింది.

## సామాన్య పేద ప్రజల మధ్య జరిగే ఎన్నికల్లో

# కూటమి అభ్యర్థులను గెలిపించండి

అనంతరం అక్కడి నుండి కటారి హేమలత కార్యాలయానికి వెళ్లి అల్పాహారం స్వీకరించి, నగరంలో రోడ్ షో నిర్వహించి, పుత్తూరు రోడ్డులోని ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో బలిజ సంఘం ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ బలిజలు సంఖ్యా బలం నిరూపించుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్న బలిజ కులస్తులు ఐక్యంగా కష్టపడి కూటమి అభ్యర్థులను. గెలిపించుకోవాలని కోరారు. ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను పరిచయం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉపాది అవకాశాలు కల్పించే విధంగా ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా చిత్తూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. సైకిల్ గుర్తుపై అమూల్యమైన ఓట్లను ముద్రించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ చిత్తూరు పా ర్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో మౌలిక సదు పాయాలను కల్పించడానికి కృషి చేస్తానని, ఎంపీగా అవ కాశం కల్పించాలని కోరారు.



**ఇంటిలిజెన్స్,డీజీపీలపై ఈసీ చర్యలు చేపట్టాలి..**

**వంగవీటిరాధా** ...రాష్ట్ర ప్రభుత్వం భద్రత వైఫల్యం కారణంగా జగన్ మోహన్ రెడ్డిపై రాయి విసిరారని, దీనిని రాజకీయం చేయడం తగదని వంగవీటి రాధా అన్నారు. మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ డీజీపీ, ఇంటిలిజెన్స్ చిప్ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2019 లో కోడి కత్తి, 2024 లో రాయితో దాడి చేయించుకుని ఓట్లతౌడుతున్నారని ఎద్దేవా చేశారు. ఏదేమైనా కూటమి అధికారంలోకి రావడం తధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు బలిజ సంఘం నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మొదటిపేజీతరువాయి....

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు

రూ. 22.58 లక్షల లిక్కర్, ఇతర వస్తు వులను కలిపి మొత్తం రూ. 3.38 కోట్లు సీజ్ చేయడం జరిగింది. సి -విజిల్ ద్వారా అందిన ఫిర్యాదులు నేటి వరకు మొత్తం 600 కాగా అ oదులో సరియైన ఫిర్యాదులు 457 కు హాజరై పరిష్కరించడమైనదని, ఫిర్యాదు పరిష్కార సరాసరి సమయం సుమారు 31.26 నిమిషాలు గా ఉందని తెలిపారు. 143 ఫిర్యాదులు నిరాధారమైనవిగా గుర్తించామని తెలిపారు.ఎన్ జి ఎస్పీ పోర్టల్ ద్వారా అందిన ఫిర్యాదులు 676 లో 659 పరిష్కరించడం జరిగిందని తెలిపారు. సీఈఓ ఆంధ్రప్రదేశ్ ను ండి అందిన 47 ఫిర్యాదులలో 47 పరిష్కరించడం జరిగిందని తెలి పారు.అలాగే ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన 23 మంది వా లంటీర్లను తొలగించడం జరిగిందని, రెగ్యులర్ ఉద్యోగులపై క్రమ శిక్షణ చర్యలలో భాగంగా 7 మందిని సస్పెండ్ చేయడమైనదని, ఒకరి పై క్రమశిక్షణ చర్యలకు సిఫార్స్ చేయడం జరిగిందని, ఒకరిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయబడినది అని, అలాగే కాంట్రాక్ట్ ఉద్యోగులు 7 మందిని సర్వీసు నుండి తొలగించడం జరిగిందని,ఒకరిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయబడినది అని తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ విడుదల అయి నప్పటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా నేటి వరకు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులపై ఏర్పాటు చేసిన అనధికార ప్రకటనలు 30,861 తొలగింపు చేయడం జరిగిందని తెలిపారు. అ లాగే డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ త్రిసభ్య కమిటీ ద్వారా సామాన్య ప్రజలకు, వ్యాపా రులకు చెందిన సీజ్ చేసిన నగదు 23 కేసులలో సుమారు రూ. 42,6 8,380 కాగా వాటిని సమీక్షించి నేటి వరకు 20 కేసులకు సంబంధించిన మొత్తం రూ. 35,58,580 ను సంబంధీకులకి తిరిగి అందజేయడం జరిగిందనీ, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లం ఘనలు ఉంటే చర్యలు తప్పవని కలెక్టర్ వెల్లడించారు.

## ఐదేళ్ల అరాచక పాలనను అంతం చేద్దాం

మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన టిడిపిలోకి చేరికల కార్యక్రమంలో తెలియజేసిన పార్టీలో చేరిన మర్లపల్లి పంచాయతీకి సంబంధించిన కుటుంబాలకు టిడిపి కండువాలను కప్పి సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరములుగా జగన్మోహన్ రెడ్డి సాగించిన అరాచక పాలన పట్ల విసిగిపోయిన ప్రజలు నారా చంద్రబాబు నాయుడు సమర్థత పట్ల ఆకర్షితులై హత్య దేశం పార్టీలోకి చేరుతున్నారని తెలియజేశారు. అభివృద్ధికి నోచుకోక అరాచకాలతో వెనకబడిపోయిన రాష్ట్రాన్ని మరియు రాష్ట్ర ప్రజల భవిష్యత్తును ఆశించేవారు రాబోవు ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డికి గుణపాఠం నేర్పాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలలో సుబ్రహ్మణ్యం మాట్లాడు తూ ఓటమి భయంతో జగన్మోహన్ రెడ్డి రకరకాల వంచనకు సిద్ధమై పోయారని, అందులో భాగంగానే తనపై రాయి దాడి అనే నాటకానికి తెరతీసారని విమర్శించారు. గత ఎన్నికల ముందు తను ఆడిన కోడి కత్తి డ్రామా వంటి వాటిని నమ్మిన ప్రజలు మరొక్కసారి ఆయన నాట కాలను నమ్మరని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెలవల సుబ్రహ్మణ్యం నెలవల విజయశ్రీ లతోపాటు నాయుడుపేట ఏఎంసీ మాజీ చైర్మన్ రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ఓజిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు విజయ్ కుమార్ నాయుడు, దొరవారిసత్రం మండల టిడిపి అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులు నాయుడు తిరుపతి జిల్లా టిడిపి కార్యదర్శి శోభన్ నాయుడు ఎస్సీ సెల్ నాయకులు గోను జకరయ్య, తిరుపతి జిల్లా టిడిపి మహిళా కార్యదర్శి సుగుణమ్మ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్**:శ్రీకాళహస్తి పట్టణంలో మేలుకో ఆంధ్రప్రదేశ్ అనే నినాదంతో ఆ సంస్థ కన్వీనర్ కేయం అబ్దుల్ సుబ్హాన్ సుడిగాలి పర్యటన చేశారు, పట్టణంలో పలువురు మేధావులు, మతపెద్దలైన ముస్లింలు, క్రైస్తవులు, హైందవ పెద్దలతో కలిసి జరగనున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని కోరుతూ మతసామరస్యానికి తూట్లు పొడిచేవారికి కాకుండా మతసామ ంస్యాని కాపాడే వారికి ఓట్లను వేయవలసినదిగా కోరారు. ముఖ్యంగా మనదేశ ఆర్థికవనరులు ఇప్పటికే పూర్తిగా నాశనం అయిపోయిందని కనుక ఇలాంటివారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశమివ్వకుండా ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణం ప్రముఖులు హాజరయ్యారు. శ్రీకాళహస్తి ముస్లిం నాయకులు, ముఫ్తీ సాహెబ్,ఆబిద్ హుస్సేన్, అబ్దుల్ కలాం,లాల్ బాషా, ముహమ్మద్, ముజమ్మిల్ అహ్మద్, దావూద్, చర్చీల ఫాస్టర్స్, హైందవ మత పెద్దలు పాల్గొన్నారు.

# వైకాపా నాయకులకి అంబేద్కర్ అంటరానివాడయ్యాడా..?

కోట పట్టణ నడిబొడ్డులో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నిటారుగా నిలుచున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వైకాపా నాయకులకి అంటరాని వాడయ్యాడా ..అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. ఆదివారం ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను కోట పట్టణంలో అన్ని ప్రతిపక్ష పార్టీలు టిడిపి, బిజెపి, బీఎస్పీ, వి సి కె, ప్రజాసంఘాలు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అధికార వై సి పి నాయకులు మాత్రం కనీసం అంబేద్కర్ కు నివాళులర్పించకపోవడం అంబేద్కర్ పట్ల వారికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది. రైతు సదస్సులు, యువ సదస్సులు, సమీక్ష సమావేశాలు జరుపుకొని మండలంలో నాయకులంతా ఐక్యంగా ఉండామని చెప్పుకునే వైసిపి నాయకులుకు ఆ సభలకు వచ్చే.. జనంమెచ్చే అంబేద్కర్ గుర్తుకు రాకపోవడం శోచనీయం. ఇది అంబేద్కర్ ని ఆయన్ని అభిమానించే బడుగు,బలహీన వర్గాల వారిని అవమానించడమేనని ప్రజలు, ప్రజా సంఘాలు, ముక్తకంఠంతో బాహాటంగా తెలియపరుస్తున్నారు. వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి డాక్టర్ అంబేద్కర్ మీద ఉన్న గౌరవంతో, ప్రేమతో ప్రపంచంలో కెల్లా ఎత్తైన 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.పైన అమ్మవారు కింద అంబేద్కర్ అన్నట్లు విజయవాడ నడి బొడ్డులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ప్రపంచమే నువ్వేంపోయేలా ,పర్యాటకులను ఆకర్షించేలా, మేధావులను సైతం విస్తుప రిచేలా అంబేద్కర్ మ్యూజియం, వాటర్ ఫౌంటెన్, వాకర్స్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్క్ఏర్పాటు చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒకపక్క చరిత్ర సృష్టిస్తుంటే అదే పార్టీలో మండలంలోని వైసీపీ నాయకులు చరిత్రను చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారనీ పార్టీ శ్రేణులే చర్చించుకు ంటు న్నారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి మీటింగ్ లో నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు అని వారికి పెద్ద పీట వేస్తుంటే.. వైకాపా నాయకులకు అది నచ్చకే ఆ వర్గాలు ఆరాధించే అంబేద్కర్ జయంతిని మరిచారా ?లేదా విస్మరించారా..? అంటే విస్మరించారు అనడంలో అతిశయోక్తి లేదని.. వైకాపా పార్టీలోనే నాయకుల తీరు పట్ల అంతర్మదనం మొదలైందని ప్రజలు,పలు పార్టీల నాయకులు, మేధావులు వైకాపా నాయకుల తీరు పట్ల విస్మయం వ్యక్తం చేస్తున్నారు

# ఈవిఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్ ప్రవీణ్ కుమార్



ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్ :** మొదటి విడత ర్యాండమైజేషన్ అయిన ఇవిఎంల,వివిప్యాట్ లను తిరుపతి పార్లమెంటు, శాసన సభ నియోజక వర్గాలకు కేటాయింపు ప్రక్రియను రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని ఈవిఎం గోడౌను నందు కలెక్టర్ మరియు జిల్లా ఎ న్నికల అధికారి ప్రవీణ్ కుమార్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు.ఆదివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని ఈవిఎం గోడౌను నందు మొదటి విడత ర్యాండమైజేషన్ అయిన ఇవిఎంల,వివిప్యాట్ లను తిరుపతి పార్లమెంటు, 7 శాసన సభ నియోజక వర్గాలకు కేటాయింపు ప్రక్రియను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భారత ఎన్నికల కమిషన్ / ఆం.ప్ర రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయ సూచనల మేరకు ఎన్ఐసి సాఫ్ట్ వేర్ ను కంప్యూటర్ నందు రన్ చేసి ఈవిఎంలను, వివిప్యాట్ లను జిల్లాలోని పార్లమెంట్ నియోజకవర్గానికి, 7 శాసన సభ నియోజక వర్గాలకు ఇప్పటికే కేటాయించిన విషయం తెలిసిందే. దీనిలో నియోజకవర్గాలకు వచ్చిన ఇవిఎం కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్, వివిప్యాట్ల సీరియల్ నంబర్ల ప్రకారం, వాటిని ఆయా నియోజకవర్గాల వారీగా వేరుచేసి, స్కానింగ్ చేసే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. సదరు కేటాయింపు ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేయడం జరుగుతోంది అని, సంబంధిత నియోజక వర్గాల్లో ఇంటీరిం స్ట్రాంగ్ రూం నందు భద్రపరచి 24ఇంటు7 పోలీస్ బందోబస్తు ఉండాలని, సి సి కెమెరాల ఏర్పాటు ఉండాలని, ఈవిఎమ్ లను నియోజక వర్గ స్ట్రాంగ్ రూం లకు తరలించే వాహనాలకు జిపిఎస్ తప్పక ఉండాలని, బందోబస్తు నడుమ తీసుకెళ్ళాల్సి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పెంచల కిషోర్, ఈవిఎం నోడల్ ఆఫీసర్ కోదండ రామిరెడ్డి, సంబంధిత ఈఆర్ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరుపల్లిలో 45 కుటుంబాలు టిడిపిలో చేరిక



టీడీపీలోకి అహ్వానిస్తున్న నెలవల విజయశ్రీ

**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :**-ఎన్నికల సమయం సమీపిస్తున్న కొద్ది పార్టీ నాయకుల పైరవీలతో ఇటు అటుగా, అటు ఇటుగా ఉన్న పార్టీ కార్యకర్తలు కండువాలు మార్చేస్తున్నారు. ఈ నేపథ్యంలోని దొరవారిసత్రం మండల పరిధిలోని నెల్లూరుపల్లి గ్రామానికి చెందిన 45 కుటుంబాల వారు మాజీ ఎంపీ, పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, పోటీ అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ సమక్షంలో పార్టీలో చేరి కండువాలు కప్పుకున్నారు. ఐదేళ్లపాటు వైసిపి పార్టీలో కొనసాగిన మాకు ఏ అభివృద్ధిజరగలేదని. చంద్రబాబు పాలనలోకి వస్తే అభివృద్ధి జరుగుతుందన్న ఆలోచనలతో పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పనిచేసే అభ్యర్థివిజయశ్రీని గెలిపి ంచుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఆ గ్రామంలో ఓటర్లకు తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాస్ నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోను జకరయ్య, జనసేన అధ్యక్షులు ఉయ్యాల ప్రవీణ్,నాయుడుపేట తెలుగుదేశం నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, శోభన్ నాయుడు, 786 రఫీ తదితరులు పాల్గొన్నారు

### అణగారిన వర్గాల ఆశాజ్యోతి

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### సూళ్లూరుపేట ఎస్సై కోట రహీం రెడ్డి



డా.బి.ఆర్. అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న ఎస్సై

**సూళ్లూరుపేట, (మేజర్ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ లో పోలీస్ సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మన భారతదేశం లౌకిక వాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించగలుగుతుందంటే దానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే గట్టి పునాది అని ఎస్సై కోట రహీం రెడ్డి అన్నారు.సాంఘిక సమానత్వం కోసం, అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలన కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు దేశపురోగమానికి బాటలు వేసిన ధీశాలి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.అలాంటి గొప్ప మహోన్నతుల ఆశయాల సాధన దిశగా అడుగులు వేయాలని ఎస్సై తెలిపారు.

## లక్ష రూపాయలు నగదు స్వాధీనం

**గుడిపాల, మేజర్‌న్యూస్**

సార్వత్రిక ఎన్నికల భాగంగా గుడిపాల మండల సరిహద్దు ప్రాంతంలో వాహన తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. 14వ తేదీ ఆదివారం పోలీస్ సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తుండగా తమిళనాడు రాష్ట్రమైన రాణిపేట నుండి బంగారు పాల్యానికి వెళ్తున్న వాహనాన్నితనఖీ నిర్వహించారు. ఏపీ 39 టీఎస్ 3006 గల వాహనంలో ఎలాంటి ఆధారాలు లేకుండా 1, 4 ,400 ఎలాంటి ఆధారాలు లేకుండా నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎలక్షన్ టీం లీడర్ ఎం గణపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సిబ్బంది గోపి, శ్రీహరి, మునిరత్నం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న నగదుతో పోలీస్ సిబ్బంది

# మోహిత్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి..!

### జగనన్న అండతో అందరికీ మంచి చేసేందుకు వచ్చాడు
### మీతోనే మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మీ



ప్రచారంలో పాల్గొన్న చెవిరెడ్డి లక్ష్మి

**చంద్రగిరి, మేజర్ న్యూస్:**"చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ మంచి చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బిడ్డగానే కాదు.. మీలో ఒకడుగా మీ అందరికీ తెలిసిన వ్యక్తిగా మోహిత్ రెడ్డి ప్రజా సేవకై ఎన్నికల బరిలో నిలిచాడు.. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వండి.. తండ్రికి తగ్గ తనయుడుగా జగనన్న అండతో అందరికీ మంచి చేసి శభాష్ అనిపించుకున్నాడు అంటూ చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి పట్టణం ంలోని గాండ్లవీధి, మసీదు వీది, బ్రాహ్మణ వీధిలలో "మీతోనే మీ మోహిత్ " కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మీకి ఘన స్వాగతం లభించింది. ప్రజలకు మంచి చేయడం మాత్రమే తెలిసిన మోహిత్ ను ఆదరించాల న్నారు. గత ఐదేళ్లుగా గ్రామంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని సంక్షేమ సారథి జగనన్నకు మరోసారి అధికారం ఇవ్వాలన్నారు. పేదరికం లేని సమాజాన్ని నిర్మించగల సత్తా జగనన్నకు మాత్రమే ఉందని వెల్లడించారు. 25 ఏళ్ల వయస్సు కలిగిన మోహిత్ రెడ్డికి జగనన్న ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ప్రజలందరూ ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా అందరి కంటే ముందుగా వచ్చి ఆదుకునే మనస్తత్వం కలిగిన వ్యక్తి మోహిత్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. మే 13న జరిగే పోలింగ్ లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళాజాత బృందాలతో ఓటు హక్కుపై అవగాహన

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**ఓటు వేద్దాం ప్రగతిని చాటుదాం అంటూ కళాజాత బృందం నగరంలో విస్తృతంగా ఓటు హక్కు పై అవగాహన కలిగిస్తోంది. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి షగిలి షన్మోహన్, ఆర్వో, జేసీ పి. శ్రీనివాసులు వారి ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఏఆర్వో, కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఆధ్వర్యంలో నగర పాలక స్వీప్ నోడల్ టీం ఓటు హక్కు ప్రాధాన్యత, ఎథికల్ ఓటింగ్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం మాపాక్షి, అనుప్పల్లి పోలింగ్ కేంద్రాల పరిధి లోని గ్రామాల్లో కళాజాత బృందాలతో ఓటింగ్ పై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి పౌరుడు తప్పక ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జానపద పాటలు, బుర్రకథల ద్వారా ఓటు హక్కు ఆవశ్యకత, ఎథికల్ ఓటింగ్ పై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్వీప్ అసిస్టెంట్ నోడల్ అధికారి చిన్నయ్య, స్వీప్ నోడల్ టీం సభ్యులు పాల్గొన్నారు.



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# ఆదరణ వృద్ధాశ్రమునకు ఎస్‌బిఐ రూ. లక్ష విరాళం



వస్తువుల రూపంలో విరాళాన్ని అందచేస్తున్న దృశ్యం

**తిరుపతి రెవిన్యూ, మేజర్‌న్యూస్:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆర్థిక సహాయంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ వారి ఆధ్వర్యంలో టీటీడీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సూచనలతో ఆదరణ వృద్ధాశ్రమమునకు వస్తు రూపంలో రూ . లక్ష రూపాయలు అందజేసినట్లు టీటీడీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ మేడికొండ ప్రసాదరావు తెలిపారు. మహాత్మ ,జాతిపిత ,బోధిసత్వ, ప్రపంచ మేధావి ,భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా బైరాగపట్టడి మాతృష అనాథాశ్రమంనకు భవానినగర్ ఆదరణ వృద్ధాశ్రమం నకు దాదాపు లక్ష రూపాయలు ఖరీదు చేసే సరుకులు కూలర్స్ ఎస్బిఐ వారి ఆధ్వర్యంలో డొనేట్ చేసే కార్యక్రమం జరిగింది. పే బ్యాక్ టు సొసైటీ అనుసరించి అంబేద్కర్ వర్ధంతి జయంతి లకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసేటటువంటి ఎస్బిఐ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడికొండ సునీల్ ప్రోత్సాహంతో తిరుపతి మాడ్యూల్ నాయకులు శ్రీరాములు నాయక్, బాబు తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషం వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిన పలువురు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి వైయస్సార్ పార్టీలోకి పలువురు నాయకులు శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీలో చేరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ గాండ్ల సంఘం ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బాలిశెట్టి విజయ శేఖర వారి అనుచరులు మీరావలి, రసూల్, ధనుష్, పాండు, లక్ష్మీ గీత, పుష్ప, దేశమ్మ, వెంకటేష్, తరుణ్ తదితరులు ఆదివారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగనన్న సంక్షేమ పథకాలకు శ్రీకాళహస్తిలో మధన్న చేస్తున్న అభివృద్ధికి అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై మా వంతు 2024 ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించడం కోసం ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,గుమ్మడి బాలకృష్ణయ్య, సిరాజ్ భాష,మాధవి, ముని లక్ష్మి,కంట ఉదయ్ కుమార్, పటాన్ ఫరీద్, పుట్ట హరినాథ్, చంద్ర, లీలావతి,శివకుమార్ యాదవ్, రుసేంద్రమని, బాబు, టైలర్ శ్రీను, షరీఫ్ పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో కుప్పం నియోజకవర్గం అధ్యక్షులు నరేష్, జనసేన నాయకులు దళిత నాయకులు పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి, ఘన నివాళులర్పించారు. అలగే కుప్పం బస్ స్టాండ్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికీ ఆ మహాత్ముడు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో సమాజ సేవకు అంకితం అవుతామని నినదించారు.



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి మహోత్సవ సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్ కూడలి వద్ద గల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్‌తో కలిసి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారి చెన్నయ్య, సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

**టీటీడీ డిఈవో డాక్టర్ భాస్కర్‌రెడ్డి...**

భారత రా జ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్‌రావు



అంబేద్కర్ సిద్ధాంతాలు భావి తరాలకు వెలుగులు నింపుతా యని టీటీడీ విద్యాశాఖాధికారి డాక్టర్ భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహతి ఆడిటో రి యంలో బాబా సాహెబ్ 133వ జయంతి వే డుకలను టీటీడీ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ న్యాయ స్ఫూర్తికి ప్రతిరూ పమన్నారు. .టీటీడీ చీఫ్ పిఆ ర్వో డాక్టర్ టి.రవి మాట్లాడుతూ ,డాక్టర్ అం బేద్కర్ కుల వివక్షను నిర్మూలించడం, విద్యను ప్రోత్సహించడం వంటి సామాజిక సంస్కరణ ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు..ఈ సందర్భంగా ఎలువురు ఉద్యోగులు, యూనియన్ నాయకులు ప్రసంగించారు. డిప్యూటీ ఈవోలు గోవిందరాజన్, లక్ష్మణ్ నాయక్, దేవేంద్రబాబు, స్నేహలత ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

**టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్...**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని తిరుపతి టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆవుల మునిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సంఘ సమావేశంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్ సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి చేసిన కృషిని ఆయన కొనియా డారు. అనంతరం సమావేశానికి హాజరైన పలువురు వక్తలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆవుల మునిరెడ్డితో పాటు, గౌరవ అధ్యక్షుడు మల్లిశ్వరన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్ ప్రభు, కార్యదర్శి జలంధర్, జాయింట్ సెక్రటరీ గురు ఆచార్య, కమిటీ ఇంచార్జి సోమశేఖర్, కమిటీ సభ్యులు కేశవ, జాకీర్, రాము, మురగ నాగరాజు, శీను తదితరులు పాల్గొన్నారు.

**ఎఫ్ ఆర్టిఐ ఆధ్వర్యంలో ...**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరిం చుకుని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఫోరం ఆర్టిఐ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫోరం ఆర్టిఐ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు నడిమింటి చంద్రకళారెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని వివరించారు. ఎస్సీ ఎస్టీ బీసీల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఆర్టి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజయ్ ప్రసన్నకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు అరుణోదయ, భాస్కర్ నగర జాయింట్ సెక్రెటరీ మల్లిరెడ్డి జిల్లా కార్యదర్శి ప్రసాద్, స్విమ్స్ కృష్ణమూర్తి, మునిరత్నం రాయల్, ముని కిషోర్, శ్రీరాములు, ప్రసాద్, ప్రసన్నకుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**కోలా ఆనంద్ ఆధ్వర్యంలో....**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:...** భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం బస్టాండ్ కూడలి వద్ద పట్టణ బీజేపీ కమిటీ సభ్యుల కోలా ఆనంద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. డాబి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పుష్ప మాలలతో అంజలి ఘటించి, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి అవసరమైన రాజ్యాంగ నిర్మాణానికి వారు చేసిన సేవలను మేమందరం ఈ సందర్భంగా మననం చేసుకున్నాము. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, రాజ్యాంగంలో కేవలం పదాలు కావు, అవి రాజ్యాంగానికి ప్రాణం.రాజ్యాంగం ఎంత గొప్పదైనా, దాని అమలు మనం ఎన్నుకునే వారి పైనే ఆధార పడి ఉంటుంది.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**స్కౌట్స్ అండ్ గైడ్స్ ఘన నివాళి ...**



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తిలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కమీషనర్లు ఎంఎంరెడ్డి, టి. రమేష్ బాబు మాట్లాపుతూ బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ హక్కుల కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించి, వారి జీవితాలలో వెలుగులు నింపిన అంబేద్కర్ మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ చైర్మన్ షేక్ అజారుద్దీన్, డిస్టిక్ ట్రైనింగ్ కమిషనర్ గైడ్ చిత్తూరు సావిత్రి స్కౌట్ మాస్టర్ కె. ధనుష్, లీడర్లు మహేంద్ర, అభిరామ్, విశ్వ, సందీప్, స్కౌట్స్ పాల్గొన్నారు.

**అఖిల భారత యువజన యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర యాదవ్ ఆధ్వర్యంలో**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అఖిల భారత యువజన యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగాన్ని రాసిన విషయాన్ని గుర్తు చేశారు. హరి హేమంతరాయణ్ తేజ నవీన్ నారాయణ గౌడ్, ప్రవీణ్, వెంకటేష్, శీను, మహేష్, శంకర్ యాదవ్ సేన, శ్రేయోభిలాషులు అభి మానులు పెద్ద స ంఖ్యలో పాల్గొన్నారు.

**అన్నదానం**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని రు యా ఆస్పత్రి ఆర్ ఎం ఓ హరికృష్ణ ఆధ్వర్యంలో ఆ దివారం 500 మందికి అన్నదానం చేశారు. రు యా ఆస్పత్రి ఆర్‌ఎంవో హరికృష్ణతో పాటు, రు యా ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో వైభవంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖ రాజకీయ పార్టీలు, అంబేద్కర్ సంఘాలు, కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు వైయస్సార్ పార్టీ, తెలుగుదేశం, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, సిపిఎంఅంబేద్కర్ భవన్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అంబేద్కర్ ఆశయాలను సాధించాలని కొనసాగించాలని పలువురు నేతలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనార్టీలు అభివృద్ధి చెందాలని కోరారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, భారత రాజ్యాంగ ని ర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారతరత్న డాబి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, పట్టణ వైఎస్ఆర్సీపీ నాయకులు. పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు జరుపుకున్నారు. దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాల కృష్ణయ్య, ఉన్నం వాసు నాయుడు, షేక్ సిరాజ్ భాష, మా తయ్య, నాని, ఈర్ల మాధవయ్య, ఎల్ ఐ సి చంద్ర, చం ద మామల కోటయ్య, కోళ్లూరు హరినా యుడు, కంట ఉదయ్ కుమార్,పటాన్ ఫరీద్,చుక్కల కిరణ్, గరికపాటి చంద్ర, ఫజల్,శివ కుమార్ యాదవ్, టైలర్ శ్రీను, లింగం నాయుడుపల్లి శ్రీను, సా గిరాభి, షర్మిల ఠాగూర్, రు శేంద్రమణి, బాబు, మునీర్, షరీఫ్, పాల్గొన్నారు.

## ఉత్సవాలు, ఊరేగింపులు, జాతర్లకు అనుమతులు తప్పనిసరి

**ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ**



**చిత్తూరుకార్పొరేషన్ మేజర్‌న్యూస్..** సార్వత్రిక ఎన్నికల నిర్వ హణకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమ లు లో ఉన్నందున నగరంలో నిర్వహించే ఉత్సవాలు, ఊరేగి ంపులు, జాతరలు ఇతరత్రా కార్యక్రమాలకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారుల నుంచి తప్ప నిసరిగా అనుమతులు పొందాలని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీ సర్, కమిషనర్ డా. జె అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. కార్యక్రమాల ని ర్వహణకు సంబంధించి ముందస్తుగా జిల్లా ఎన్నికల అధి కారి, రిటర్నింగ్ అధికారుల వద్ద నుండి అనుమతులు పొం దాలన్నారు. అనుమతులు లేకుండా ఊరేగింపులు, జాతరలు, ఉత్సవాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తే నిబంధనలు ఉల్లంఘించినట్లు అవుతుందన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని తప్పనిసరిగా ముందస్తు అనుమతులు పొందాలని ప్రకటనలో తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి

**ఎస్ ఈ బి సి ఐ దేవర శ్రీనివాసులు**



**వాకాడు మేజర్ న్యూస్...** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవర శ్రీనివాసులు అన్నారు. వాకాడు లోని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయంలో ఆదివారం డాక్టర్ బి యర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మధ్యప్రదేశ్లో జన్మించిన తన జీవితంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ, ఎన్నో కష్టాలు అనుభవించి అంచెలంచెలుగా ఎదిగి బడుగు బలహీన వర్గాలు ఆశాజ్యోతి గా పేరు తెచ్చుకున్నారన్నారు, రాజకీయ నేతగా, భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతరత్న అవార్డు గ్రహీతగా, ప్రపంచ దేశాల్లో మేధావుల్లో ఆణిముత్యమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన తెలియజేశారు. అంబేద్కర్ దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ప్రతి ఒక్కరు అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన అడుగుజాడల్లోనే నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది బాల సుబ్రహ్మణ్యం, హరి, మునిరజా, సిబ్బంది తదితరులు వున్నారు.

# యువత చేతిలోనే రాష్ట్ర భవిష్యత్

**- మీ భవిష్యత్‌ను మీరే కాపాడుకోవాలి**

**- యువతలో జోష్ నింపిన మాజీ మంత్రి అమరనాథ రెడ్డి**

**గంగవరం, మేజర్‌న్యూస్:** యువత చేతిలోనే రాష్ట్ర భవిష్యత్తు ఉందని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గంగ్రాజు పల్లి సమీపంలో ఆదివారం గంగవరం మండల తెలుగు యువత ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించి రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు వేసేలా బ్రాండ్ ఇమేజ్ ను తీసుకొస్తే వాటిని పూర్తిగా ఈ ఐదేళ్లలో జగన్ వాటిని నిర్వీర్యం చేశారన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా తల లేని మొండెంతో పరిపాలన సాగించిన వ్యక్తి జగన్ రెడ్డి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా రాజధాని పనులు సాగి ఉంటే అక్కడే ఎంతోమంది యువతకు ఉపాధి లభించేది. రాష్ట్ర జీవనాడి పోలవరం పనులును మధ్యలో ఆపేశారు. ఈ రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులను బెదిరించి భయపెట్టి తరిమేసిన సందర్భం గుర్తు చేసుకోవాలి.. ఈ జిల్లాలో వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టాలనుకున్న అమరరాజా ను తెలంగాణకు తరలిపోయేలా చేశారు. ఈ పలమనేరు ప్రాంతంలో ఐదేళ్లలో ఏ పరిశ్రమ అయినా తెచ్చి ఇది చేసాము అని చెప్పుకొనే పరిస్థితి వైకాపా ప్రభుత్వానికి ఉందా జాబ్ క్యాలెండర్, డిఎస్సి, సీపీఎస్ హామీలు జరిగాయా అలోచించండి అసలు జగన్ రెడ్డికీ వైకాపా వారికి ఓట్లు అడగడానికి సిగ్గు లజ్జా లేదా, ఆ పార్టీ నాయకులు ఎం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారు. జగన్ రెడ్డి తన చెల్లమ్మలకు, కొడికత్తికి, చిన్నాన్న చావుకు సమాధానం చెప్పాలి. ఓ ముఖ్యమంత్రి పై దాడిని మేమంతా ఖండిస్తాం కానీ నీ డ్రామాను మేము ఖండించం యువత చేతిలోనే రాష్ట్ర భవిష్యత్తు ఉంది. మీ భవిష్యత్ ను మీరే కాపాడుకోవాలి రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలన్న మీ భవిష్యత్తు బాగు కోసం ఈ ఎన్నికల్లో జగన్ ను ఇంటికి సాగనంపాల్సిన బాధ్యత యువతదే ఇక ఈ ప్రాంతంలో స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటుకు కృషి చేస్తాం. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా భవిష్యత్తులో చర్యలు తీసుకుంటాం. మీ అందరి భవిష్యత్తు బాధ్యత రాష్ట్రంలో చంద్రబాబుది. ఈ ప్రాంతంలో నాది అని హామీ ఇస్తున్నా, ఈ నెల రోజులు రాష్ట్ర భవిష్యత్తు కోసం మంచి నాయకత్వం కోసం యువత పనిచేస్తే రానున్న ఐదేళ్లు యువత భవిష్యత్తు కోసం మేము కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొస్తాం. ఈ సందర్భంగా పలువురు వైకాపా యువత మాజీ మంత్రి సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికీ ఆయన కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడు,ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ దిలీప్, తెలుగు యువత నాయకులు గిరిధర్ గోపాల్, మదన్ మోహన్ గౌడ్,శివాజీ, లక్ష్మి నారాయణ, శివారెడ్డి, రాజా రెడ్డి,మురళి, మంజునాథ్,అశోక్, తులసి, రాకేష్, జనసేన నాయకులు హరీష్, చందు,పవన్, తదితరులు ఉన్నారు.







అంబిక విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పిస్తున్న జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం : ఎస్పీ మణికంఠ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ విఎన్. మణికంఠ చందోలు పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా చిత్తూరు పట్టణంలోని స్థానిక దర్గా కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఎస్పీ పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఎస్పీ మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. అంటరానితనంపై అలుపెరగని పోరు చేశారాయన. దళితులు, గిరిజనులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంత కృషి చేసిన మహనీయుడాయన. సమాజంలోని అన్ని వర్గాలకు సర్వసత్తాక సార్వభౌమాధికారం ఉండాలంటూ రాజ్యాంగాన్ని రూపొందించారాని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాణంలోనే కాదు, దళిత సమాజ అభ్యున్నతిలోనూ అంబేద్కర్ పాత్ర అమోఘమైనది. అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఆయన ఎంతగానో కృషి చేశారు. చిన్ననాటి నుంచి తీవ్ర సామాజిక వివక్షను ఎదుర్కొన్న అంబేద్కర్, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అందుకున్నారని తెలిపారు. అనంతరం చిత్తూరు సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

---

# ప్రతిపక్షాల కుట్రతోనే జగన్‌పై దాడి

**- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి**

**సోమల, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై దాడీ ప్రతి పక్షాల కుట్రతోనే జరిగిందని వైఎస్సార్ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజాధరణను ఓర్చలేక ప్రతి పక్షాలు దాడులు చేయడం హేమనీయమని అన్నారు.దాడుల్లో ప్రతిపక్షాల కుట్ర దాగుందని ఈ సారి మనం ఎలాగు గెలవలేం అని కుట్రపన్ని జగన్మోహన్ రెడ్డిని మట్టు పెట్టాలని దాడులు చేసినట్లు ఉందని అన్నారు.రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజాధరణను ఓర్చలేక ప్రతి పక్షాలు దాడులు చేయడం హేమనీయమని అన్నారు. దాడుల్లో ప్రతిపక్షాల కుట్ర దాగుందని ఈ సారి మనం ఎలాగు గెలవలేం అని కుట్రపన్ని జగన్మోహన్ రెడ్డిని మట్టు పెట్టాలని దాడులు చేసినట్లు ఉందని అన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజాధరణను ఓర్చలేక ప్రతి పక్షాలు దాడులు చేయడం హేమనీయమని అన్నారు. ఇలాంటి సంఘటన వల్ల రాష్ట్రం మొత్తం దిగ్భ్రాంతికి గురైందని గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయని ఇలాంటివి పునరావృతం కాకుండా వైఎస్సార్ సీపీ క్యాడర్ మొత్తం రక్షణ వలయం వలే జగనన్నకు అండగా ఉండాలని పిలుపు నిచ్చారు.సంక్షేమ పథకాలతో ప్రతి పేద వాని ఇంటా దీపం వెలిగిస్తున్న జగనన్నకు అండగా ఉండాల్సిన అవసరం అసన్నమైందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అద్యక్షుడు గంగాధరం, ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు మస్తాన్ సాహెబ్, వైస్ ఎంపీపీలు ప్రభాకర్, సయ్యద్ బాషా, జిల్లా పార్టీ కార్యదర్శి శీలం బాస్కర్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వేముల హరినాథ, నియోజకవర్గ సొషల్ మిడీయా కో కన్వీనర్ బాషా,జిల్లా ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి తాతమల్లయ్య, మాజీ ఎంపీటీసీ రమణయ్య, నేతలు శ్రీరాములు, మొగిళప్పగారి శ్రీనివాసులు, రమణ,సాంబయ్య, మసూద్, వెంటరెడ్డి, రమణారెడ్డి, పీఎల్ఆర్ రాజారెడ్డి, అడుసుపల్లె సురేంద్ర, గణపతి, కొదండరాజు, సర్వేశ్వరి, వసంతమ్మ, ఐలా సురేంద్ర, సుబ్బుయాదవ్, సోమశేఖర, శీలం గణేష్, నియోజకవర్గ బీసీ సెల్ కన్వీనర్ నడిగడ్డ వెంకటరమణ , సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

**- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల యుద్ధానికి సిద్ధమంటూ 6వ వార్డులో అడుగుపెట్టిన ఎమ్మెల్యేకి ముందుగా పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో ఘనస్వాగతం తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రానున్న ఎన్నికల్లో మా సంక్షేమం కోసం అనునిత్యం శ్రమించిన జగనన్నకు ఓటు వేసి మిమ్మల్ని ఆశీర్వదిస్తామని భరోసానిచారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి,జనార్ధన్ రావు జై పవర్, ఉన్నం వాసు దేవ నాయుడు, లోకేష్ యాదవ్,పగడాల రాజు,వయ్యాల కృష్ణారెడ్డి, తిరుకాల మల్లికార్జున గౌడ్, నాని, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ షేక్ సిరాజ్ బాషా, గోర, ఫజల్, నందా, రాము గుప్త,మునిరెడ్డి, రియాజ్ అహమద్, పటాన్ ఫరీద్, ఈర్ల మధవయ్య, శంకర్, జూమ్లేష, లాల్ బాషా, కలాం, అల్తాఫ్, కాలేశా, షాకీర్, స్వాగత అల్తాఫ్, అబ్ధుల్ కలాం,బాబా స్టీల్, సర్దార్, తమిమ్మి, షేక్ మొహబబ్ బాష,షఫీరుల, రమణమూర్తి, దొర,



శంకర్, లక్కమనేని కృష్ణ, కేశవులు, కిరణ్, మనోజ్, వంశీ, మాతయ్య, చెంచయ్య, షఫీ, కొల్లూరు హరినాయుడు, కంట ఉదయ్‌కుమార్, రాజేంద్ర, గురు నాగరాజు,గరికపాటి చంద్ర, సిద్ధులుగారి మురళి, పుట్టం రాజ, చింతామణి పాండు, మాలతి,శారద, కొట్టే శరవణ, కొట్టే నరేష్, సాగిరా బి, షర్మిల ఠాగూర్, రుసేంద్రమని, రత్నం రెడ్డి, కొండుగారి క్రిష్ణ కుమార,భాస్కర్ ముదిరాజ్,మున్నా, జయా శ్యామ్, పులిరామచంద్ర, పుట్ట హరినాథ్,పూడి రవి, మురళీ యాదవ్,శివ కుమార్ యాదవ్, పసల సురేష్, హంస మనోహర్, లక్ష్మీపతి, ఉత్తరాజి శరవణ, చంద్ర,ఆశ కిరణ్,మస్తాన్,పంతులు, శ్రీవారి సురేష్, సుందరేష్,కామీ వెంకటేశ్వర్లు, దాము,అట్లా రమేష్, భావాజి, అబ్బు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు తీరాలంటే థామస్‌ను గెలిపించాలి

**- షికారిలకు భరోసా ఇస్తున్న థామస్**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రజల సమస్యలు తీరాలంటే తెలుగుదేశం అభ్యర్థి అయిన డాక్టర్ థామస్‌ను మంచి మెజార్టీతో గెలిపించాలని గంగాధర నెల్లూరు టిడిపి అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్ కోరారు. ఆదివారం తిరుమలయ్య పల్లి పంచాయతీలోని గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో థామస్ మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడి ఉందని, ప్రతి గ్రామానికి వెళ్లిన సమస్యలతో ప్రజలు వివరిస్తున్నారని, తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేయగానే ప్రజల సమస్యలపై దృష్టి సారించి జీడి నెల్లూరు నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఎర్రచందనం, ఇసుకసురులను ప్రోత్సహించి అభివృద్ధిని మరిచారని ఆయన దుయ్యబట్టారు. ప్రజలు నారాయణస్వామి పై విరక్తిని పెంచుకొని ఉన్నారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జీడి నెల్లూరు ప్రజలు తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పట్టనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజలు తమపై చూపుతున్న ఆదరణ మరచిపోలేనని



ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, అటువంటి నాయకుడిని ప్రజలు ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రతి గ్రామంలో థామస్ కు మంచి ఆదరణ లభించింది. తిరుమలయ్య పల్లి పంచాయతీలో పలువురు టిడిపి అభ్యర్థి థామస ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరి కండువాలు కప్పుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన మురళి, చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాద్ రావు బృందం, తెలుగుదేశం పార్టీ నాయకులు నడిపి నాయుడు, జయచంద్ర, బీగాల రమేష్, బి ఎం రవి, మురగయ్య, చంగల్రాయిరెడ్డి, గుండయ్య తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని అగ్నిమాపక కేంద్రం వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఓ మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు నిర్వహించ బడతాయని తెలిపారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి, అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి పూల వేసి నివాళులర్పించడం జరిగింది. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కోట జడ్పీ హైస్కూల్ చెందిన 100 మంది బాలికలు పాల్గొనగా వారికి స్టాల్స్ నందు ఏర్పాటు చేసిన పరికరాలు గురించి వివరించి డెమో ఇచ్చారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఓ హరీష్, సిద్ధిక్, శ్రీనివాసులు, నాగరాజు, నరసింహం, వెంకటసుబ్బయ్య, శ్రీహరి, సునీల్, దుర్గాప్రసాద్, పాఠశాల, విద్యార్థులు పాల్గొన్నారు.



## చంద్రబాబు కూటమి ఓడిపోతుందని నెపంతో సీఎం జగన్‌పై దాడి

**– గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వైకాపా అభ్యర్థి కృపా లక్ష్మి**



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్రలో జన ప్రభంజనాన్ని చూసితట్టుకోలేని చంద్రబాబు నాయుడు ఓటమి భయంతో జగన్మోహన్ రెడ్డిని హతమార్చేందుకు రాళ్ల దాడి చేయించారని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి కృపా లక్ష్మి ధ్వజమెత్తారు. ఆదివారం వైసిపి రాష్ట్ర ఆదేశాల మేరకు కార్వేటి నగరం మండల కేంద్రం గాండ్ల మెట్ట కూడలి వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు లోకేష్ పవన్ కళ్యాణ్ తరచూ మీటింగ్లో జగన్మోహన్ రెడ్డి పని అయిపోయింది మా సత్తా ఏంటో చూపిస్తాము జగన్మోహన్ రెడ్డి అంతు చూస్తాం అంటూ రెచ్చగొట్టే ప్రసంగాలు రెండు నెల రోజులుగా చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితం కుట్ర కుతంత్రాలతోనే జరుగుతూనే ఉందని, అది ప్రజలందరికీ తెలుసు అన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రజలు తీర్పు జగన్మోహన్ రెడ్డికి వస్తుందని వారు తెలిపారు. అధిక సంఖ్యలో వైసిపి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నిరసన కార్యక్రమాల్లో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ రాజు, ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీటీసీలు సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల ఆశాజ్యోతి డా.బీఆర్ అంబేద్కర్



**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశంలోని పేద ప్రజలైన బహుజనుల ఆశా జ్యోతి అని మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. ఆదివా రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జ యంతి సందర్భంగా నూతుగుంటపల్లి గ్రామం లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి ఘన నివాళులర్పించారు. అనం తరం గుండె కాయల బాబు, ఎన్ శివాజీల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్‌చేసి ప్రజలకు పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండి విజయ్ కుమార్ రెడ్డి, పి వెంకటేష్ నాయుడు, టి వెంకటేష్ రెడ్డి, ప్రకాష్, ఎద్దుల గుణసుందరి, బొడ్డు సోము. నరసింహారెడ్డి, ప్రసాద్ రెడ్డి, బొడ్డు మధు. వై. మణి రెడ్డి, లోశెట్టి రూప కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువకుని హత్య ఆత్మహత్య



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని పాదిరి కుప్పం గ్రామానికి చెందిన సాయి సందీప్ (27) పద్మ సరస్సు గ్రామం సమీపంలోనీ మామిడి తోటలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఎస్సై ఆవుల వెంకటకృష్ణ కథనం మేరకు పాదిరి కుప్పం గ్రామానికి చెందిన సాయి సందీప్ చింతమండి వద్ద కొబ్బరిబోండాలు వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. అత్యవసర సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో డ్రైవర్‌గా వాహనం నడిపేవాడు. ఆదివారం ఉదయం పద్మ శరస్సు సమీపంలోని మామిడి తోటలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించామని ఎస్సై తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై తెలిపారు.

# అంబేద్కర్ ఆలోచన విధానాలు భావితరాలకు స్ఫూర్తి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలే భావితరాలకు స్ఫూర్తిదాయకం కావాలని రుయా ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం రుయా హాస్పిటల్ పరిపాలన భవనం వద్దు అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ హరికృష్ణ హాజరై, అధికారులు ఉద్యోగులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టరు హరి కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజల ప్రయోజనాల కోసం జీవితాన్నే త్యాగం చేసాడని కొనియాడారు. అనంతరం రుయా హాస్పిటల్ వద్ద వైద్య ఉద్యోగులు బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సుమారు 1000 మంది రోగులకు, అన్నదానం పండ్లు, వాటర్ బాటిళ్ళు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టరు హరి క్రిష్ణా, ఆర్ఎమ్ఓ, ఏపీ హంస జిల్లా అధ్యక్షులు రాజా, నర్సింగ్ సూపరింటెండెంట్, వైద్యులు అన్వేష్, శ్రీకర్ రాజు, హరి నాథ్, హెల్త్ సూపర్ వైసర్ ప్రకాష్, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు ఆకుల మల్లేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో అనేక అవమానాలు, వివక్షతలను ఎదుర్కొని వాటికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారు. అనేక డిగ్రీలు పొంది ప్రపంచంలోనే ఒక గొప్ప మేధావిగా పేరు ప్రఖ్యాతలు గడించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అయిన భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకిక తత్వం,సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని నేడు కాపాడుకోవాల్సిన అవసరం చాలా ఉందన్నారు. వేమనవిజ్ఞానకేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున మాట్లాడుతూ కుల వివక్ష, అంటరానితనం అనే అనాగరిక పోకడలు పోవాలని పోరాడాడు. పశువులు తాగే చెరువులో దళితులు నీరుతాగితే మైలపడి పోతాయని అగ్రవర్ణాల వారు అడ్డుకుంటే అందులో నీరుతాగే హక్కు కోసం వేలాదిమందితో మహద్ చెరువు పోరాటం చేపట్టి సాధించారు. అనంతరం నడ్డి నారాయణ గారు మాట్లాడుతూ సమాజం వికసించాలంటే చదువు ప్రధానమని అన్నారు.కార్మికుల, మహిళల హక్కుల కోసం అనేక చట్టాలు తెచ్చాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞాన కేంద్రం జన విజ్ఞాన వేదిక నాయకులు టెంకాయల దామోదరం,సుంకర రెడ్డప్ప,.ముని లక్ష్మి, ముఖేష్ రఫీ,రవి, జి బాలసుబ్రమణ్యం, ఈ ఎస్ కుమార్, కలకట రెడ్డప్ప, శ్రీనివాసులు, జనార్ధన్, గురు ప్రసాద్, జ్ఞాన ప్రసూన, మోహన్ నాయుడు, మునిరాజు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శ ప్రాయుడని ఏపీటీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ పేర్కొ న్నారు. అంబేద్కర్ 133 మూడవ జయంతిని పురస్కరించుకుని ఆదివారం నగరం లోని స్థానిక దర్గా నందు గల అంబేద్కర్ విగ్రహానికి ఏపీటీఎఫ్ జిల్లా అధ్య క్షులు గోపీనాథ్ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ మీడియాతో మాట్లాడుతూ నేడు భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవనం గడుపుతున్నారంటే అందుకు ఏకైక కారకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, బడుగు బలహీన వర్గాలు అభివృద్ధికి అనేక చట్టాలు రాజ్యాంగంలో పొందుపరిచిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్తర్ అహ్మద్, జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్, కార్యదర్శి అఫ్జల్ ఖాన్, బాలసుబ్రమణ్యం, రాజశేఖర్, రూట అధ్యక్షు డు మునీర్ తదితరులు పాల్గొన్నారు.



## రాళ్ల దాడిని ఖండిస్తున్నాం

**– పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్**

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై శనివారం రాత్రి రాళ్లదాడి జరిగిన సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల కూడలి నందు భారీ ఎత్తున నిరసన తెలియజేసి ఆయన మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్యానికి ఒక పెద్ద మచ్చ, రాబోయే రోజుల్లో టిడిపి, కూటమి వాళ్లు చేసినటువంటి పిరికిపంద చర్య అని ఎద్దేవా చేశారు. రానున్నటువంటి మే 13 ఎలక్షన్‌లో టిడిపి కూటమికి తగిన బుద్ధి చెప్తారని డాక్టర్ సునీల్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ సభ్యురాలు లలిత కుమారి, రాష్ట్ర పాల ఏకరి కార్పోరేషన్ చైర్మెన్ ఎం.బి.కుమార్ రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ పాలేరు రామచంద్రా రెడ్డి, వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ దత్తాత్రేయ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఉమాదేవి కృష్ణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ హేమచంద్రా రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్, రాష్ట్ర వడ్డేర కార్పోరేషన్ డైరెక్టర్ మోగిలీశ్వర్, జిల్లా సేవాదల్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, యువత ఉపాధ్యక్షుడు మహేంద్ర, జిల్లా సెక్రటరీ రఘుపతి రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నాగరాజా, గోవిందన్, శేఖర్, యువత మండల అధ్యక్షుడు జగదీష్, సర్పంచ్‌లు ధనంజయ రావ్,బాలాజీ కాల్వ శ్రీనివాసులు, ఎంపిటిసిలు కమలాపతి రెడ్డి, హరి, అరుణామల్ రెడ్డి, కామరాజు, పాలాక్షి రెడ్డి, సుధాకర్ రెడ్డి,అశోక్ రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు శైలేష్ బాబు, ఖాదర్, షాకీర్ కుమారస్వామి, రఘు, జగదీష్ పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** మండలంలోని పల్లమాల గ్రామపంచాయతీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లు చాక్లెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ వేలూరు రాకేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్యవేడు నియోజకవర్గం సోషల్ మీడియా కోకన్వీనర్ వేలూరు రాకేష్‌ను ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఇచ్చి దుశ్యాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఫౌండేషన్ సభ్యులు పిల్ల సిద్దేశ్వర్, పరంధామయ్య, మణికంత, చంద్ర, వైఎస్ఆర్సిపి మండల నాయకులు జి గురవయ్య, యు గురునాధం, సంజీవయ్య, గోపాల్ రెడ్డి, మణి నాయుడు, వెంకటేష్, హేమంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## తెలుగు యువత సభ్యులకు ఎన్నికల అవగాహన సదస్సు



**రామకుప్పం, మేజర్‌న్యూస్:** యువత భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ.వైసీపీ పాలనలో మోసపోయిన యువత భవిష్యత్తు బాగు టిడిపి అధినేత చంద్రబాబు గ్యారెంటీ ఇస్తున్నరని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. ఆదివారం రామకుప్పం యువతకు సభ్యులకు నిర్వహించిన ఎన్నికల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఏటా జాబ్ క్యాలెండర్ మెగా డీఎస్సీ పరిశ్రమలు ఏర్పడుతూ ఉపాధి కల్పన వంటి ఎన్నో హామీలను ఇచ్చిన వైసిపి ప్రభుత్వం ఆ హామీల నుంచి విస్మరించి యువతకు తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు కురవై యువత నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు. ఈ పరిస్థితులను గమనించిన చంద్రబాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా ఇరవై లక్షల ఉద్యోగాలను కల్పించడమే కాకుండా పరిశ్రమలు ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తారని ఆయన పేర్కొన్నారు తెలుగువీత సభ్యులు ఈ విషయాలను గ్రామాల్లోని యువకులకు వివరించి వారంతా కూడా టిడిపిని ఆదరించేలా చూడాలన్నారు తద్వారా యువత బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తాం



**కోట, మేజర్‌న్యూస్:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని విముక్తి చిరుతల్ కక్షి పార్టీ నాయకుడు ఆర్‌వి రమణయ్య అన్నారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను విసి కెపార్టీ ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆర్‌వి రమణయ్య మాట్లాడుతూ అంబేద్కర్ పుట్టుకను ఆయన సిద్ధాంతాన్ని ప్రజలకు వివరించారు. విసికె పార్టీ పేద ప్రజల పార్టీ అని, ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీల పార్టీ అని, విసికె పార్టీలో చేరి రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విసికె నియోజకవర్గ కన్వీనర్ ఆర్‌వి రమణయ్య, నాయకులు శ్రీనివాసులు, సుబ్బరామయ్య, వీర రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా గుడిపాల అంబేద్కర్ యూత్ అధ్యక్షులు నంబిక్ రాజ్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ మహిళలు, బడుగు బలహీన ర్గాలకే కాకుండా భారతీయులందరికీ అన్ని విధాలుగా సర్వ హక్కులు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు రామ్‌రాజ్, ఆనందబాబు, నవీన్, రాజేష్, యోగేష్, నందీప్, ప్రేమ్, రాజా, ప్రవీణ్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి కృషి చేసిన మహానేత అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్, పిలుపునిచ్చారు. అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను కార్వేటినగరం మండల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాలో ఫాదర్ గొప్ప పాతిరి కుప్పం పాదిరి కుప్పం, టీ కే ఎం పేట అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అంబేద్కర్ సేవలను కొనియాడారు. నేడు స్వేచ్ఛ యూత్ వాతావరణంలో ప్రతి ఒక్కరు జీవిస్తున్నారంటే అందుకు ఆనాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అన్నారు. బావి భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లి ప్రపంచ దేశాలలో మన రాజ్యాంగ విలువలను చాటిచెప్పేలా యువత రాణించాలని ఆయన కోరారు.

## వివాహానికి తాళిబొట్టు వితరణ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని పెంగర గుంట పంచాయతీ జంగాలపల్లి గ్రామానికి చెందిన పయింకిలి పిడి మస్తాన్ బాబు దంపతుల కుమారుడు భరత్,సుభ ప్రియదర్శిని నూతన దంపతుల వివాహానికి తాళిబొట్టును వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ తన వంతు సహాయంగా అందించారు. అనంతరం వైకాపా కార్యాలయంలో ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని కి పూలమాలలు వేసి పూజల చేపట్టారు. అనంతరంభోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కిషోర్, వేణు, నరి, దేవా, నారాయణ, బాబు, మూర్తి, హరి,తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

### - అంబేద్కర్ జయంతి వేడుకల్లో పిలుపునిచ్చిన మాజీ మంత్రి అమరనాథ రెడ్డి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత దళిత బలహీన వర్గాల వికాసానికి కృషి చేసిన మహానేత అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ మాజీ మంత్రి అమర్నాథరెడ్డి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పద్మశ్రీ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అంబేద్కర్ సేవలను కొనియాడారు. నేడు స్వేచ్ఛ యూత్ వాతావరణంలో ప్రతి ఒక్కరు జీవిస్తున్నారంటే అందుకు ఆనాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అన్నారు. బావి భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లి ప్రపంచ దేశాలలో మన రాజ్యాంగ విలువలను చాటిచెప్పేలా యువత రాణించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఆర్.వి.బాలాజీ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, ఆర్.బి.సి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యంగౌడ్, ఖాజాపీర్, కృష్ణమూర్తి గౌడ్, చిన్నీ, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, బి ఆర్ సి కుమార్, సుదర్శన్ బాలాజీ, భాస్కర్,గంటవూర్ వెంకటరమణ, జగదీష్ నాయుడు, సోమశేఖర్ గౌడ్, మురళి, సుధాకర్, కృష్ణారెడ్డి, పర్వీన్, శ్రీధర్, మదన్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌పై రాళ్ల దాడి...పిరికిపంద చర్య



**గుడిపాల, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మీద శనివారం రాత్రి జరిగిన రాళ్లదాడి తీవ్రంగా ఖండిస్తున్నట్లు గుడిపాల మండల ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక జాతీయ రహదారిపై వైసీపీ కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్యానికే ఒక పెద్ద మచ్చ. రాబోయే రోజుల్లో టిడిపి కూటమిని చేసినటువంటి పిరికి చర్యలు అని ఎద్దేవా చేశారు. రానున్న మే 13 ఎలక్షన్లో టిడిపి కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఎంపీపీ తెలిపారు. జననాయకుడిని ఎదిరించే సత్తా లేకనే ఇలాంటి పిరికిపైన చర్యలు చేపడుతున్నట్లు ఎంపీపీ తెలిపారు. లిసందర్భంగా గుడిపాల మండల వైసీపీ అధ్యక్షుడు జనార్ధన్ మాట్లాడుతూ జనారాధన చూసి ఓర్వలేకనే రాళ్లదాడి జగన్‌పై చేశారని జనార్ధన్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వసంతాపురం సర్పంచ్ రజనీకాంత్ మాట్లాడుతూ సిద్ధమంటూ ప్రచార బస్సు యాత్రలో జనకే త్రంలో అడుగడుగునా నీరాజనాలను అందుకుంటూ సమయంలో ఎవరో పిరికిపందలు జనసైనికుడి పై రాళ్ల దాడి చేయడం ఎంతవరకు సమంజయమని అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు జగన్మోహన్ రెడ్డి పక్కనే ఉండడం మళ్లీ జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి చేయడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రమ్య, వైసిపి మండల అధ్యక్షుడు జనార్ధన్, ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ రజనీకాంత్, కుప్పిగానపల్లి సర్పంచ్ మధుసూదన్ రాయల్, పనాటూరు సర్పంచ్ మధు, మండల కన్వీనర్ సాయి , వైసిపి మండల యూత్ ప్రెసిడెంట్ శింబు, వైసిపి మండల కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ నివాళులు

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** దేశప్రజాస్వామ్యానికి రక్షణ కవచం..రాజ్యాంగ నిర్మాణానికి సారథ్యం.. కోట్లాది బడుగు,బలహీన వర్గాల బలం, యువత భవిష్యత్తుకు ఆశాకిరణం డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తి దాయకమని ఎంపిపి ఏవి బ్రహ్మానందం రెడ్డి జెడ్పీటీసీ సభ్యులు వల్లేటి ఢిల్లీ భానుకుమార్ రెడ్డి పేర్కొన్నారు. కుల, మత, ప్రాంత సంకుచితత్వాలను దాటి మహోన్నతమైన వ్యక్తిత్వం ఆయన సొంతం అని తెలిపారు. ఆదివారం స్థానిక కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు తినిపించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ ఎనలేని సేవ చేశారని కొనియాడారు. ప్రజలందరి ఆశీస్సులు సీఎం జగన్మోహన్ రెడ్డి పట్ల ఉండాలని కోరారు అలాగే ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరును నడిబొడ్డున ఉన్న కూడలిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడలిగా నామకరణం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల నాయకులు, ఎస్సి నాయకులు నెల్లేపల్లి వెంకటేష్, ఆర్ చంద్రబాబు, పాటూరు శేఖర్,బాదూరు బాల, పాటూరు మనోహర్, ఎద్దుల రాజేష్, ఓరుగంటి వెంకటరమణ, పుష్పకాంత్ రెడ్డి, మురళి కృష్ణ, మురళి, నరేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంతి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ జ్ఞాని, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు పెద్దపంజాణి మండల కేంద్రంలో ఆదివారం పెద్దపంజాణి మండల మాల మహానాడు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటాన్ని పురవీధులలో ఊరేగించారు. అనంతరం పెద్దపంజాణి తాసిల్దార్ కార్యాలయం ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ డివిజన్ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, పెద్దపంజాణి మాల మహానాడు అధ్యక్షుడు మంజునాథ్ మాట్లాడుతూ దేశంలో అందరికంటే మేధా సంపన్నుడు రాజ్యాంగ నిర్మాత అన్ని కులాలు, మతాలకి సమానత్వాన్ని పంచిన మహోన్నత వ్యక్తి అని అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగం దళితులకు ఆపాదించిన హక్కులను గుర్తించి రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలన్నారు. ప్రస్తుత పాలకులు దళితులను చిన్నచూపు చూస్తున్నారని, ఇకనైనా దళితులు మేలుకోవాలని సూచించారు.పీడిత వర్గాల హక్కుల కోసం నిరంతరం శ్రమించి సంఘంలో ఆసమానతల నిర్మూలన కోసం కృషి చేసిన మహానుభావుడని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను కీర్తించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ పీడిత వర్గాల హక్కుల కోసం నిరంతరం శ్రమించి సంఘంలో ఆసమానతల నిర్మూలన కోసం కృషి చేసారని ప్రతి ఒక్కరికి ఓటు హక్కును అందించి అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థను ఈ దేశానికి అందించారని భారతదేశ స్వపరిపాలనకు గొప్ప రాజ్యాంగాన్ని రచించి చరిత్ర పుటల్లో చెక్కుచెదరని మహనీయుడుగా నిలిచారన్నారు. సమాజంలోని అంటరానితనం, కుల వివక్షపై అలుపెరుగని పోరాటం చేసి దళిత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేసి మహిళల హక్కుల కోసం కేంద్ర మంత్రి పదవికి సైతం రాజీనామా చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పేర్కొన్నారు.ఆ మహనీయుని ఆశయ సాధనకై పునరంకితమవ్వాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి తిప్పయ్య, అమర్ నారాయణ, జై భీమ్ సంఘ నాయకులు వెంకటేశు, మానిటరింగ్ కమిటీ సభ్యులు సీనప్ప, రామచంద్ర, తోటి మునిరత్నం, రంగప్ప, తిరువలప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హక్కులను రాజ్యాంగం ద్వారా కాపాడిన గొప్ప వ్యక్తి అంబేద్కర్

### - జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజల హక్కులను కాపాడిన గొప్ప వ్యక్తిని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం,జిల్లా ఎస్పీ విజయ్ మణికంఠ ఛందోలు. డి ఆర్ ఓ.బి.పుల్లయ్య, సాంఘిక సంక్షేమ శాఖ డి డి.డాక్టర్ రాజ్యలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె.అరుణ, దళిత, గిరిజన సంఘాల నాయకులతో కలసి భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ గారు అన్ని వర్గాల ప్రజలకు చెందిన గొప్ప వ్యక్తి 133వ జయంతి ఉత్సవం జరుపుకోవడం అందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్యం దేశంగా వర్ధిల్లుతుందంటే దానికి ముఖ్యమైన వ్యక్యి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు.నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి భారత రాజ్యాంగాన్ని రక్షించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు, దళితులకు గిరిజనలకే కాకుండా బడుగు బలహీన వర్గాల ప్రజలకు చెందిన గొప్ప వ్యక్తి అంబేద్కర్‌ని తెలిపారు. వారి ఆశయాలను గుర్తు చేసుకుంటూ బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి సంక్షేమానికి పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. అంబేద్కర్ గారు రక్షించిన రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాల వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, బడుగు బలహీన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించడం తద్వారా ప్రతి ఒక్కరూ ఏదోఒక రూపంలో వ్యక్తిలబ్దిపొందుతున్నారని తెలిపారు. అంబేద్కర్ రక్షించిన రాజ్యాంగం ఇంకా 200 వదల సంవత్సరాల వరకు ఆములలో వుండేవిదంగా రక్షించడం జరిగిందన్నారు,భారత రాజ్యాంగాని ఆదర్శంగా తీసుకొని ఇతర దేశాల్లో వారు కూడా రాజ్యాంగాన్ని రక్షించుకోవడం జరిగిందన్నారు. అంబేద్కర్ సూచించిన మార్గంలో ఆయన ఆశయాలను నెరవేస్తు ముక్యంగా నేటి యువత రాబోయే మే 13 న జరగనున్న పోలింగ్ రోజు చిత్తూరు పట్టణం లోని ఓటు హక్కు కలిగిన



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

ప్రజలందరూ పోలింగ్ కేంద్రాల కు వచ్చి నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకొవాలన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా చిత్తూరు పట్టణం, దర్గా సర్కిల్ నందు ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దర్గా సర్కిల్ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ,డి ఆర్ ఓ,దళిత,గిరిజన సంఘాల తో కలసి దర్గా సర్కిల్ నుండి ర్యాలీ ఎమ్మెస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ సాగింది.ఈ కార్యక్రమంలో , గృహనిర్మాణ సంస్థ పి డి.పద్మనాభం, పోలీస్ శాఖ నుండి ఏఎస్పీ,డి ఎస్ పి,సి ఐ, ఎస్ ఐ లు, సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ల సిబ్బంది డివిఎంసి సభ్యులు, బాబు,రాజ్ కుమార్, డేవిడ్, దేవరాజులు, చెంగయ్య,రవి, మురగయ్య, దనంజయరావు, దామోదరం, దళిత గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నాడు కోడి కత్తి.. నేడు రాయి దెబ్బ
# కొత్త డ్రామాలాడుతున్న సీఎం జగన్

### - సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** నాడు కోడికత్తి నేడు రాయి దెబ్బ అంటూ సీఎం వైఎస్ జగన్ కొత్త నాటకాలు అడుతున్నాడని, ఎస్సీ సప్లై నిధులను పక్కదారి మల్లించి ఎస్సీలను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ ను ఎస్సీలు బుద్ధి చెబుతారని తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజక వర్గం అభ్యర్థి నిలవల విజయశ్రీ తెలిపారు. ఆదివారం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని నాయుడుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అభ్యర్థి నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడారు. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సిరసన భేటీ విజయభాస్కర్ రెడ్డి తోపాటు నాయకులు, కార్యకర్తలుతో నివాళులు అర్పించారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన మన భారతదేశం లౌకిక వాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించగలుగుతుందంటే దానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే గట్టి పునాది అని అన్నారు. సాంఘిక సమానత్వం కోసం, అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలన కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు. దేశపురోగమానికి బాటలు వేసిన ధీశాలి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అలాంటి గొప్ప మహోన్నతుల ఆశయాల సాధన దిశగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ఈ రాష్ట్రంలో ప్రత్యేకమైన గుర్తింపు ఇస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన చేస్తున్నారని రాబోవు ఎన్నికలలో ప్రజలు ఈ అవినీతి పాలనను బంగాళాఖాతంలో కలుపుతారని ఆయన అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం అభ్యర్థి నిలవల విజయశ్రీ మాట్లాడుతూ ఎస్సీ సప్లై నిధులను పక్కదారి మల్లించి ఎస్సీలను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ ను ఎస్సీలు బుద్ధి చెబుతారని ఆమె తెలిపారు. నేడు ఎస్సీ ఎస్టీలు ప్రయోజకులై ఉన్నారంటే డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం పుణ్యమే అని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాల కోసం పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో 786 రఫీ . మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి. ఓజిలి మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు. తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి భారీగా వలసలు

### - మాజీ మంత్రి సమక్షంలో వందమందికి పైగా టీడీపీలో చేరిక

**పలమనేరు, మేజర్ న్యూస్:** అధికార వైకాపా నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి భారీగా వలసల బాట పట్టారు. ఆ మేరకు ఆదివారం పలమనేరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన వైకాపా నేతలు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. అందులో భాగంగా పలమనేరు మండలం టి.ఓడ్డురు,కోతి గుట్ట, మున్సిపల్ పరిధిలోని గొబ్బిళ్ళకోటూరు, గడ్డురులకు చెందిన 25 మంది భాస్కర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అదేవిధంగా పెద్దపంజాణి మండలం కొలత్తురు పంచాయతీ మద్దలకుంట గ్రామానికి చెందిన 20 మంది మండల అధ్యక్షులు ఆనంద్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి సమక్షంలో టీడీపీ కండువాలు వేసుకున్నారు. పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో ఎస్ టి, కాలనీవాసులు ఆ సంఘ నాయకులు మునెప్ప, శరవణల ఆధ్వర్యంలో 20 మందికీ పైగా టిడిపిలో చేరిగా వారందరికీ మాజీమంత్రి కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. మరోవైపు



పలమనేరు అంబేద్కర్ నగర్ 14వ వార్డ్ కు చెందిన యువకులు ఎస్సీ నాయకులు గ్యాస్ నాగరాజు,చిన్నిల ఆధ్వర్యంలో 25 మంది స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు.గంగవరం మండలం గంద్రాజుపల్లిలో జరిగిన ఆత్మీయ సమావేశంలో గంగవరం మండల యువత మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డితోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమని భావించి టిడిపి తీర్థ పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమాలలో పలమనేరు పట్టణ, గంగవరం మండల నాయకులతో పాటు పెద్దపంజాణి మండల నాయకులు రోజా కృష్ణారెడ్డి, సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం, శంకరప్ప, మూర్తి, చంద్రశేఖర్,నారాయణ, పురుషోత్తం, దేవేంద్ర, తదితరులుపాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి వలసల వెల్లువ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలోకి వలసల విలువ ప్రారంభమైంది. ఆదివారం నగరం లోని స్థానిక 29వ డివిజన్ పరిధిలోని మిట్టురుకు చెందిన 30 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి ఏసి ఆనంద కుమార్ అధ్వర్యంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్యే సీకే బాబుల సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. 14వ వార్డులోని తిమ్మసానిపల్లి గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నేత జయగోపాల్ రెడ్డి సహితం వైసీపీని వీడి టిడిపి గూటికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు వసంత్ కుమార్, పూర్ణ చంద్రారావు, గురజాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



# వైభవంగా విశ్వ విజ్ఞాన దినోత్సవం

- అంగ రంగ వైభవంగా అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు
- దేశ ప్రజలు-హక్కుల ప్రదాత
- మహిళల హక్కుల కోసయిమంత్రి పదవిని త్యాగం చేసిన ధీశాలి
- దేశ ప్రజల దిక్చూచిబాబా సాహెబ్
- అక్షరమే ఆయుధం సాధించు రాజ్యాధికారం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**హక్కులు తెలియని.... దిక్కులు చూసిన..దీన జనాలకు...హక్కులు రుచి చూపిన....దీన బాంధవుడు....అజ్ఞాన చీకట్లు తొలచిన దేశ వెలుగు రేఖ....వెలివేతల బతుకుల్లో వెలుగు నింపిన ప్రపంచ జ్ఞాన పుంజం...సమసమాజ స్థాపకులు..భారతదేశ హక్కుల గని...సామాజిక పరివర్తకులు...ప్రజలందరికీ సామాజిక ..ఆర్థిక. .రాజకీయ న్యాయాన్ని అందించిన మహోన్న తుడు .... సమాజంలో సగభాగం వున్న మహిళలకు హక్కులు నిరాకరించిన ఈ నేల పైన వారి హక్కుల కోసం మంత్రి పదవినే గడ్డి పోచవలె విసిరేసిన ధీశాలి...దేశ ప్రజల దిక్చూచి...హక్కులు కొందరివి కాదు...అందరివని వెలుగెత్తి చాటి..రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల ప్రదాత...మానవతా మూర్తి...వేల ఏళ్లుగా వెళ్లుకుపోయినా కుల వ్యవస్థను కూల్చనిదే బహుజనులకు బ్రతుకు లేదన్న బహుజనోద్ధారకుడు...తాడిత...పీడిత వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని ధారపోసిన త్యాగ శీలి...అణచివేత.. .వివక్షపై కదం తొక్కిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి... మానవత్వాన్ని మంటగలిపిన మనువాదాన్ని మాయం చెయ్యనిదే సమ సమాజ స్థాపన సాధ్యం కాదన్న దార్శనికుడు....విశ్వ జ్ఞాని..భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్....భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని చౌడేపల్లి బస్టాండ్ లో చౌడేపల్లి దళిత సమాఖ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరాది హరిప్రసాద్ మాట్లాడుతూ... .డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 1891ఏప్రిల్ 14 న రామ్జీ సక్పాల్,బీమబాయి దంపతుల గర్భంలో వెలసిన భారత జ్ఞాన పుంజమన్నారు.వేల ఏళ్లుగా ఈ దేశంలో వివక్ష..అంటరానితనం పేర దళితుల హక్కులపై ఉక్కు పాదం మోపి జంతువుల కంటే హీనంగా చూసేవారన్నారు.ఆ సందర్భంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఈ దేశ ప్రజలకు హక్కులు ప్రసాదించిన మహోన్నతుడన్నారు.బాబా సాహెబ్ ఓ వ్యక్తి కాదు....మహోన్నత శక్తని ప్రపంచం గుర్తించడం దేశానికి గర్వకారణమన్నారు.భారతదేశ ఖ్యాతిని ప్రపంచంలో నిలిపిన ఏకైక వ్యక్తి అంబేద్కరేనన్నారు.హక్కులు నిరాకరించిన ఈ నేలపైన హక్కులు కొందరివి కాదు..అందరివని వెలుగెత్తి చాటిన యోధుడు బాబా సాహెబేనన్నారు.నాటి మనువాద సంకెళ్లను తెంచుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి ఆయనేనన్నారు.ఈ దేశ ప్రజలు ఎలా బతకాలో..ఎలా నడుచుకోవాలో..దిక్చూచి లాంటి రాజ్యాంగాన్ని అందించిన మేధో సంపన్నుడని కొనియాడారు.అందులో పొందుపరిచిన స్వేచ్ఛా.. సమానత్వం..సౌభ్రాతృత్వం.....లౌకిక....సామ్యవాదం.అంశాలు సామెతలుగానే మిగులుతున్నాయె తప్ప...వాటిని ప్రజలకు అందించడానికి పాలకులు పాటుపడకపోవడం దారుణమని దళిత నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగ ఫలాలు కిందిస్థాయి ప్రజలకు అందకుండా అడుగడుగునా తొక్కిపెడుతూ రాజ్యాంగంపైనే నిందలు వేయుటకు యత్నిస్తుండడం మనువాద పాలకుల దమననీతికి పరాకాష్టనని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.స్త్రీలకు హక్కులు నిరాకరించిన ఈ నేలపైన వారి హక్కుల సాధన కోసం తన మంత్రి పదవిని గడ్డిపోచలా విసిరేసిన ధీశాలి అంబేద్కర్గారేనన్నారు.దేశ ప్రజల జీవనానికి ఆటంకమైన కుల వ్యవస్థను సృష్టించిన మనుధర్మాన్ని మంటగలపందే..ఈ దేశ బహుజనులకు బ్రతుకులేదని ఉద్ఘాటించిన దీనజనోద్ధారకుడని గుర్తు చేశారు.మానవత్వం విరాజిల్లిన బౌద్ధ మార్గమే ప్రజలకు రక్షా..ఆ మార్గంలో వెళ్లాలని దారి చూపిన దార్శనికులని తెలిపారు.సామాజిక... ఆర్థిక...రాజకీయ న్యాయం అందినప్పుడే ప్రజల అభివృద్ధి సాధ్యమని ఆనాడే గుర్తించి వాటిని పౌరులందరికీ అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారన్నారు.ఎన్నో ఉన్నత ఆశయాలు...ఉన్నత లక్ష్యాలతో రూపొందించిన రాజ్యాంగ ఫలాలను దేశ ప్రజలకు అందకుండా పాలకులు అడ్డుపడ తున్నారని దుయ్యబట్టారు.దళిత...బహుజన వర్గాలకు రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లను నేటి పాలకులు తూట్లు పొడిచేందుకు ప్రయత్నిస్తున్నారని వాపోయారు.అను నిత్యం బాబాసాహెబ్ వారసులపై దాడులు...అత్యాచారాలు..జరుగుతుండడం సిగ్గుచేటని ఆక్రోశం వెళ్లగక్కారు.ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు గడుస్తున్న అంబేద్కర్ కోరుకున్న కుల..మత...రహిత సమాజం ఏర్పడక పోవడం శోచనీయమని ఆవేదన చెందారు.బహుజనులను ఉద్ధరిస్తామంటూ ప్రగల్భాలు పలుకుతున్న మనువాద పార్టీలు వారి హక్కులను హరిస్తున్నారని ధ్వజమెత్తారు.నేటికి దళిత..గిరిజన..గ్రామాల్లో కనీస మౌలిక వసతులకు కానరాక దుర్భర జీవితాన్ని అనుభవిస్తుండటం పాలకుల వివక్షకు పరాకాష్టకు నిదర్శనమన్నారు.బడుగు ప్రజలు సరైన విద్య... వైద్యానికి నోచుకోకుండా కటిక దారిద్ర్యాన్ని అనుభవిస్తుండటం ఏంటని పాలకులను నిలదీశారు. నాయకులకు పదవులు రానప్పుడు...అవకాశాలు దరికి చేరనప్పుడు...మాత్రమే బాబాసాహెబ్ గారు గుర్తుకొస్తారని..అప్పుడు పాలాభిషేకం.. .వినతిపత్రాలు..పూలదండలు...రాజ్యాంగ విలువలు గుర్తుకురావడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు .అంబేద్కర్ జపం చేసే పార్టీలకు సింహభాగం ఉన్న బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వడానికి చేతులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సకల జనుల కోసం పోరాడిన అంబేద్కర్ ని దళితులకే పరిమితం చేయడం మనువాద పార్టీల వక్రబుద్ధికి నిదర్శనమన్నారు.దేశ జనాభాలో 85 శాతం ఉన్న బడుగు...బలహీన..అల్ప సంఖ్యాక వర్గాలు మనువాద పార్టీలు జెండాలొదిలి బాబా సాహెబ్ సూచించిన రాజ్యాధికార ఆశయం దిశగా పోరాడాలని పిలుపునిచ్చారు. దళిత నాయకుడు కృష్ణమూర్తి మాట్లాడుతూ..అంబేడ్కర్ కొందరి వాడు కాదు అందరివాడనీ ఆయన రాజ్యాంగం ద్వారానే పాలన సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కళ్యాణ్ భరత్, శేఖర్,కృష్ణమూర్తి,పొదలపల్లి రమణ,వరదన గోవిందయ్య,పూలు శ్రీనివాసులు ,గంగాధర, వాసు ఈశ్వర్,కూరపర్తి శ్రీనివాసులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైయస్ జగన్ ఆరోగ్యం కుదుటపడాలని పూజలు

- అలిపిరి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన వైయస్ఆర్ యువజన విభాగం
- చంద్రబాబు కుట్ర రాజకీయాలపై ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్న జిల్లా యువజన విభాగం అధ్యక్షులు హేమంత్ రెడ్డి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన రాళ్ళ దాడి సంఘటన హేయమైన చర్య అని వైయస్ఆర్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు హేమంత్ రెడ్డి అన్నారు. ఆదివారం అలిపిరి శ్రీవారి పాదాల ఎదుట టెంకాయలు కొట్టి, జగన్ ఆరోగ్యం కుదుటపడాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల హృదయాలను చూరగొన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జనం నీరాజనం పడుతుంటే ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ఇలాంటి దుర్ఘట నలకు పాల్పడడం దారుణం అన్నారు. ఇది ప్రజా స్వామ్యంలో మంచి పద్ధతి కాదన్నారు. దాడి చేసిన వారినీ గుర్తించి అందుకు బాధ్యులైన వారిపై చట్టప రమైన చర్యలు తీసుకోవాలని హేమంత్ రెడ్డి డిమాండ్ చేశారు.ప్రజల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. మేమంతా సిద్ధం బస్సు యా త్రకు అనూహ్య స్పందన వస్తోందని, దీన్ని జీర్ణిం చుకోలేక చంద్రబాబు కుట్ర రాజకీయాలు చేస్తు న్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్‌పై పక్కా ప్రణ ళికతోనే దాడి జరిగిందని అనుమానం వ్యక్తం చే శారు. ఈ ఘటనపై ఎన్నికల కమిషన్ నిష్పక్షపా తంగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్రంలో ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టించేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని అన్నారు. అయినా ప్రజలు వాటిని నమ్మడం లేదని అన్నారు. రాయలసీమలో ప్రారంభించిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు ఎక్కడ చూసినా జనం తండోపతండాలుగా తరలివస్తున్నారని చెప్పారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా జన నాయకుడు జగన్ కోసం ప్రజలు నిరీక్షిస్తున్నారని తెలిపారు. దీన్ని చూసి జీర్ణించుకోలేక రాష్ట్రంలో భయందోళన సృష్టించడానికే జగన్‌పై దాడులకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇలాంటి దాడుల వల్ల వైసీపీ శ్రేణుల మనోధైర్యం ఏమీ దెబ్బతినదని, రానున్న రోజుల్లో చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం కూటమి ఎన్ని దాడులు చేసినా ప్రజలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని, రానున్న ఎన్నికల్లో మరో సారి జగన్ మోహన్ రెడ్డికి పట్టం కడుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం నాయకులు కిరణ్ రెడ్డి, సోమశేఖర్, ప్రచార విభాగం కోఆర్డినేటర్ అమరనాథ్ రెడ్డి, విద్యార్థి విభాగం కార్యదర్శి సదాశివ, శరత్ రెడ్డి,రాధాకృష్ణ, తలారి వరుణ్, బోసు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచమే గర్వించదగ్గ మేధావి బి.ఆర్ అంబేద్కర్

**ఏపిఎస్ఆర్టిసి వైస్ చైర్మన్ మిద్దెల హరి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి పట్టణం నగరి వీధి మిద్దెల హరి యువ సేన కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి పూల మాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే గర్వించదగ్గ మేధావి ఆయన రచించిన భారత రాజ్యాంగం దళిత, బడుగు వర్గాలకు రక్షణగా నిలుస్తుందని దళితులకు రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల రాజకీయపరంగా ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా మంత్రులుగా అవకాశం లభించింది అంటే దానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుణ్యఫలమే, విద్యాపరంగా విద్యార్థులకు ఉన్నత చదువులు చదవడానికి అవకాశం లభించింది. అదేవిధంగా అంబేద్కర్ ఆశయాలను నడిపించే విధంగా స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పేద వర్గాలకు ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి ఈవిధ పథకాలను అమలు చేశారు. తండ్రి బాటలోనే ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి దళిత బడుగు వర్గాలకు 50 కార్పొరేషన్ చైర్మన్లు, పాఠశాల ఆధునికరణ, నాణ్యమైన విద్య అందించడం వల్ల ప్రైవేట్ సంస్థలతో పోటీ పడడం జరిగింది. దేశంలోనే రాజకీయ పార్టీలు అంబేద్కర్ ఆశయాలు అమ్ములు చేసే విధంగా రాష్ట్రాలు పోటీలు పడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జయదేవన్ గిరి, ఇసుకమట్ల బాల, గంజి వెంకటేష్, దావలా గిరి, బొజ్జ ప్రభాకర్ ,నున్న సుధా, అమర్,సౌందర్య రాజన్,మునిశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**తెలుగుదేశం నేత బొజ్జల సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం లోని అంబేద్కర్ విగ్రహానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ఉంది కాబట్టే మనం సంతోషం గా ఉన్నామని, బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి అని, మనుషులు అంతా సమానమే అని చాటిచెపిన మహానేత అని తెలిపారు. బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి ఏ రకంగా అయితే బడుగు బలహీన వర్గాల అభ్యునతికి తోడ్పాడడో అలాగే నేను పని చేస్తానని తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి వలసలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీలోకి వివిధ పార్టీల నుండి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు, శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ -జనసేన -బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీ లో ఆహ్వానించారు. వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నరు,తొట్టంబేడు మండలం, చెమూరు గ్రామానికి చెందిన సంజీవ రెడ్డి 30 మంది టీడీపీలో చేరారు. శ్రీకాళహస్తి రూరల్ మండలం, మాధవమల, వేలావేడు, ఎర్రగొడిపాడు గ్రామస్తులు రంగినేని చెంచయ్య నాయుడు ఆధ్వర్యంలో చేరినవారు వెంకటేష్, పోలయ్య, సిద్దయ్య,చక్రవర్తి, గిరి ,వీరాస్వామి, రమణయ్య,సుబ్రహ్మణ్యం, గోవర్ధన్,తిరుపాల్, వెంకటేష్,వెంకటయ్య, మణి, కిరణ్, గురవయ్య, బాలాజీ,రాఘవేంద్ర, రామయ్య,సుబ్రహ్మణ్యం, రోశయ్య,చిన్నయ్య, రాఘవులు,వీరరాఘవులు,వీరాస్వామి, సుబ్రహ్మణ్యం మరియు 300 మంది టీడీపీలో చేరారు. శ్రీకాళహస్తి రూరల్ మండలం ఎంపేడు గ్రామం నుంచి రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, చెంచురెడ్డి మరియు 50 మంది టీడీపీ లో చేరారు. శ్రీకాళహస్తి పట్టణం ,2వ వార్డు మరియు 1 వ వార్డు నుంచి 40 మంది పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలు మరియు ఎమ్మెల్యే చేస్తున్న దౌర్జన్యాలను భరించలేక బొజ్జల గోపాల కృష్ణారెడ్డి పాలన కోసం బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు తెలుపుతూ వారి గెలుపు కోసం కృషి చేయడానికి పార్టీలో చేరామని తెలిపారు.

# టిటిడి చైర్మన్ గా భూమనను తొలగించండి : ఈసీకి ఎన్డీఏ కూటమి నేతలు




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**టిటిడి చైర్మన్ గా కరుణాకర్ రెడ్డి తన కొడుకు గెలుపు కోసం అధికార దుర్వినియోగం చేస్తూ ప్రచారం చేస్తున్నారని, వెంటనే ఆయనను ఆ పదవి నుంచి తొలగించాలని ఎలక్షన్ కమిషన్ ను జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, బిజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ కోరారు. ఆదివారం ప్రెస్క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ టిటిడి ఉద్యోగుల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. టిటిడి చైర్మన్గా భూమనను తొలగించాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామన్నారు. ఉద్యగులకు ఇంటి స్థలాలు రద్దు, జీతాల పెంపు ను రద్దు చేయాలని ఈసికి ఇచ్చిన ఫిర్యాదులో లేదని పేర్కొన్నారు. కావాలని కూటమి నేతలపై టిటిడి చైర్మన్ భూమన దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన మాటలను నమ్మవద్దని ప్రజలను కోరారు. అబద్దాలతో ప్రచారం చేస్తూ ఉద్యోగులను స్థానికులను భయభక్తులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. నర్సింహ యాదవ్ మాట్లాడుతూ టీటీడీ ఉద్యోగులకు మేం వ్యతిరేకం కాదని, మేము ఉద్యోగులకు అన్ని వర్గాలకు అండగా నిలుస్తామని, కేవలం ఎన్నికల సంఘానికి టిటిడి చైర్మన్ గా భూమనను తొలగించాలని కోరనట్లు తెలిపారు. ఉద్యోగులను, వ్యాపారులను ప్రలోభ పెట్టేందుకు టిటిడి చైర్మన్ పదవిని కరుణాకర్ రెడ్డి వాడుకుంటున్నారు. 1350కోట్ల టిటిడి నిధులతో వివిధ పనులకు కరుణాకర్ రెడ్డి టెండర్లు పిలిచారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే టిటిడిలో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికి వెలికి తీస్తాం అన్నారు. టిటిడి ఉద్యోగుల్లో అర్హులై ఇంకా ఇంటి స్థలం కోసం ఎదురుచూస్తున్న వారికి సైతం సాయం చేస్తాం చెప్పారు. టీటీడీ ఉద్యోగులు చిరు వ్యాపారులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాత్రమే న్యాయం చేస్తుందిఅన్నారు. సామంచి శ్రీనివాస్ భూములను తొలగించాలని ఫిర్యాదు చేశామని తప్ప ప్రజలకు తాము వ్యతిరేకం కాదని ఈసీకి చేసిన ఫిర్యాదులు ఉద్యోగులకు ఇంటి పట్టాలు జీతం పెంపనకు కాదన్నారు. టీటీడీ చైర్మన్ గా తన అధికారాలను కుమారుడు గెలుపు కోసం వినియోగించడాన్ని మేం వ్యతిరేకించాం అన్నారు. అబద్దాలను ప్రచారం చేసి లబ్ధి పొందాలని కరుణాకర్ రెడ్డి చూస్తున్నారు. పితృ, పుత్ర కబంధహస్తాల నుంచి తిరుపతిని కాపాడుకుంటాం అని తెలిపారు. టీటీడీ ఉద్యోగుల పట్ల కరుణాకర్ రెడ్డిది కపట ప్రేమ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే టిటిడి ఉద్యోగులను అన్ని విధాలా అండగా ఉంటూ ఆదుకుంటామని స్పష్టం చేశారు.

## రాజ్యాంగబద్ధంగా నడుచుకోవడమే అసలైన నివాళి



శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:స్వేచ్ఛ, సమానత్వం, రాజ్యాంగబద్ధంగా నడుచుకోవడమే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్కు మనమిచ్చే ఘనమైన నివాళి అని శ్రీకాళహస్తి సీనియర్ పాత్రికేయులు అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ జయంతిని ఆదివారం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణం ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాత్రికేయులు ఘన నివాళి అర్పించారు. అట్టడుగువర్గాలు ప్రస్తుతం అనుభవిస్తున్న స్వేచ్ఛా, స్వాతంత్రాలు బీఆర్ అంబేద్కర్ చలవేననీ, రాజ్యాంగ విలువలు కాపాడాల్సిన బాధ్యతను పాత్రికేయులు తమ భుజాన వేసుకోవాలని నినదించారు. అనంతరం 200 మంది పేదలకు అన్నదానం చేశారు. సీనియర్ పాత్రికేయులు ఎంవీ రమణ, వలిపి శ్రీరాములు, వాటంబేటి రవి, బాలసుబ్రమణ్యం, వీసీ వెంకటయ్య, మల్లెంబాకం మునికృష్ణా రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కామేష్, పీఆర్వో యాసిన్, హరిబాబు, మైదీన్, సూర్యకుమార్, కోటా చంద్రశేఖర్, పేటా శేఖర్, జీ.చంద్ర, చక్రపాణి, బాలు, చాన్ బేగం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బలగాల కవాతు



**చౌడేపల్లి(మేజర్న్యూస్)...**సార్వత్రికఎన్నికలు సజావుగా జరగడానికి,కేంద్ర ఎన్నికల సంఘం కేంద్ర బలగాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా చౌ డేపల్లి పట్టణం నందు శాస్త్రసీమా బల్ బలగాలు పురవీధులలో కవాతు నిర్వహించాయి. ఎన్నికల సమయంలో డబ్బులు,మద్యం. బహుమతులు పంచకుండా,ఎ క్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జ రగకుండా కేంద్ర బలగాలు చూసుకుంటారు. ఈ కార్యక్రమం లో పుంగనూరు రూలర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణా రెడ్డి ,సబ్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## యువ శక్తిని చూపించాలి.. భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి

**లియువత ఆత్మీయ సమావేశంలో "పులివర్తి నాని" వెల్లడి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్...**యువకులు రాబోయే ఎన్నికల్లో తమ శక్తిని చూపించాలని, తద్వారా భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. ఆదివారం చంద్రగిరి మండలం, ఐతేపల్లిలో టీడీపీ సీనియర్ నేత ఏవి రమణమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో తెలుగు యువత ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ యువతను మోసం చేసే పార్టీలు, వ్యక్తులు బాగుపడింది లేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్సీ ఇస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువతను మోసం చేసిందని ఆరోపించారు. రేణిగుంట, శ్రీసిటీ లో పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించింది తెలుగుదేశం పార్టీనేనని స్పష్టం చేశారు. కొత్త పరిశ్రమలు రాక, ఉన్న వాటికి ప్రోత్సాహకాలు అందుక పక్క రాష్ట్రాలకు పరిశ్రమలు తరలిపోతున్నాయన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి 10 మందిలో 6 నుంచి 7 మందికి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అమెరికాలో కొన్ని సాఫ్ట్వేర్ కంపెనీలతో చర్చలు జరుపుతున్నానని నా ప్రయత్నం సత్ఫలితాలను ఇస్తాయని పేర్కొన్నారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఉక్కుపాదం మోపుతామని వివరించారు.

## నేషనల్ ఫైర్ సర్వీస్ డే

**ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్**



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:**1994 ఏప్రిల్ 14 న బాంబే పోర్ట్ ఫైర్ లో చాలామంది ఫైర్ మెన్ తమ ప్రాణాలకు తెగించి కాపాడటంతో పాటు చాలామంది ఫైర్ మెన్ తమ ప్రాణాలను కోల్పోవడం జరిగింది. వాళ్ల ధైర్యానికి, త్యాగానికి గుర్తుగా అప్పటినుంచి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 న నేషనల్ ఫైర్ సర్వీస్ డే గా జరుపుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ ఫైర్ ఫైటింగ్ అనేది కొన్ని నిస్వార్ధమైన చర్యగా అలాగే ఫైర్ మెన్ గా చేరడం ధైర్యానికి , సౌర్యానికి, త్యాగానికి ప్రతీకగా తెలిపారు. అలాగే నేషనల్ ఫైర్ మెన్ డే సందర్భంగా పాంప్లెట్ ని మరియు గోడ పత్రికను ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ఆవిష్క రించారు. ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వరకు ఈవారం మొత్తం ఫైర్ అవేర్నెస్ వారంగా ప్రకటించి ప్రజలకు వివిధ ఇండస్ట్రియల్ పరిశ్రమలకు సంబంధించిన వారికి ఫైర్ అవేర్నెస్ కల్పించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. అంతేకాకుండా ఈ వారం మొత్తం విద్యాసంస్థల్లోనూ, పరిశ్రమల్లోనూ ఫైర్ వారోత్సవాలుగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఫైర్ మెన్ కి అలాగే రాష్ట్రంలో దేశంలో ఉన్న ప్రతి ఒక్క ఫైర్ మెన్కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎన్.నాగేశ్వరరావు, ఫైర్ మెన్ నాగార్జున రెడ్డి, శ్రీకాళహస్తి ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారాముల ప్రాణ ప్రతిష్ట

**చౌడేపల్లి(మమజర్ న్యూస్)**

మండలంలోని చౌడగానిపల్లిలో శ్రీ సీతారాముల ప్రాణ ప్రతిష్ట గత రెండు రోజులుగా వైభవంగా జరుగుతుంది. దేవతామూర్తుల ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్తులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి విగ్రహాలకు వేద పండితులచే ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తులు సీతారాములను దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి..

**ఆపత్కాలంలో ఆదుకునే మనస్తత్వం ఉన్న వ్యక్తి ... చంద్రగిరిలో మహిళలకు చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్...**చంద్రగిరి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా మోహిత్ రెడ్డిని ఆశీర్వదించండి.. ఆపత్కాలంలో ఆదుకునే మనస్సు కలిగిన నాయకుడుగా ఎదుగుతూ మంచి పనులు చేసి మీ అందరి చేత శభాష్ అనిపించుకుంటాడు.. అంటూ చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి పట్టణంలో జోగల కాలనీ, అక్కగార్లకాలనీ, బీడీ కాలనీ, వికలాంగుల కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీకి మహిళలు పెద్ద ఎత్తున మద్దతు పలికారు. ఇంటింటా హారతులు పట్టి స్వాగతం పలికారు. మహి ళలందరూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని చెవిరెడ్డి లక్ష్మీకి హామి ఇచ్చారు. అంతకు ముందు చెవిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. తండ్రికి తగ్గ తనయుడుగా జనం ముందుకు వచ్చిన మోహిత్ రెడ్డి కోసం ప్రతి ఒక్కరూ మే నెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో, చెవిరెడ్డి మార్గంలో నడిచి ప్రతి ఇంటికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి న్యాయం చేస్తారని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీవారి దర్శించుకున్న పలువురు ప్రముఖులు

తిరుమల మేజర్ న్యూస్,తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, శ్రీలంక గవర్నర్ సెంథిల్ తెండ్రుమాన్ లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా%ౌ%. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# తిరుపతిలో దొంగ ఓట్లు తొలగించండి

**దొంగ ఓట్లు కమిషన్ తో గెలిచేందుకు వైసిపి యత్నం ...దొంగ ఓట్లు వేస్తే శిక్షకు గురికాక తప్పదు**

**ప్రచారంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు**





**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...తిరుపతిలో వైసీపీ దొంగతనంగా చేర్చిన ఓట్లను తొలగించి, అందుకు ప్రధాన పాత్ర పోషించిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం బిజెపి బలప రిచిన కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీని వాసులు డిమాండ్ చేశారు. దొంగ ఓట్లు.. కమిషన్ డబ్బులతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతిలో గెలి చేందుకు చూస్తుందని ఆరోపించారు. దొంగ ఓట్లు వేసేందుకు వచ్చేవారు కచ్చితంగా శిక్షకు గురవు తారని తెలిపారు. ఆదివారం 33, 34 వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఇంటింటి ప్ర చారం నిర్వహించారు. క్లస్టర్ ఇంచార్జ్ మునిశేఖర్ రాయల్ నేతృత్వంలో ప్రచారం జరిగింది. అలాగే వార్డు అధ్యక్ష కార్యదర్శులురాజేంద్ర, యువరాజ్ , ప్రసాద్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు. సాయంత్రం 45వార్డు లో జరిగిన ఇంటింటి ప్రచారం లో ముని శేఖర్ రాయల్ తో పాటు వార్డు అధ్యక్ష, కార్య దర్శులు లోకనదం యాదవ్, సుజాతాలు పాల్గొ న్నారు. తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల్లో 34 వేల దొంగ ఓట్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేర్పించదని వారిని శ్రీనివాసులు విమర్శించారు. దొం గ ఓట్లను తొలగించాలని ఎన్నికల సంఘాన్ని ఇప్ప టికే డిమాండ్ చేశాం. అధికారులు దొంగకోట్లను అ డ్డుకునేందుకు రెడ్ మార్క్ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఓటర్లు ఎవరైనా దొంగ ఓటు వేసేందుకు వస్తే ఖచ్చితంగా కఠిన శిక్షను ఎదుర్కోవాల్సి వస్తు ందని ఆయన చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఎవరి ఓ టు వారు వేసుకోవడంలో అభ్యంత్రం ఉండదని ఆ యన తెలిపారు. అయితే దొంగకోట్లు వేస్తే మాత్రం రౌడీషీట్ తెరిచేందుకు పోలీసులు వెనకాడరని ఆయన చెప్పారు. ప్రశాంత తిరుపతి కోసం జనసేన ఎన్నికల గుర్తైన గాజు గ్లాసుపై ఓటేసి తనను గెలి పించాలని ఆయన కోరారు. అలాగే తిరుపతి పార్లమెంట్ కు కమలం గుర్తుపై ఓటేసి బిజెపి అ భ్యర్థి వరప్రసాద్ ను గెలిపించాలని ఆయన కోరారు. టిడిపి సీనియర్ నాయకులు సంజయ్, నరసింహ యాదవ్, ఊక విజయ్ కుమార్, కోడూరు బాలసుబ్రమణ్యం, పులిగోరు మురళి, దంపూరు భాస్కర్ యాదవ్, జనసేన చిత్తూరు జిల్లా ఉమ్మడి అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, ఆకేపాటి సుభాషిని, రాజారెడ్డి, ఆనంద్, బత్తిన మధుబాబు బిజెపి నాయకులు పొనగంటి భాస్కర్, వరప్రసాద్, సామంచి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు అనుగుణంగా కృషి చేయాలి

**ఎమ్మెల్యే అభ్యర్థి ఎం ఎస్ బాబు**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందిన వ్యక్తి అని అందురు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని పూతలపట్టు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.ఎస్ బాబు అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించు కొని కాణిపాకం ఆర్టిసి బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భాగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు తల మాణికం అన్నారు.అలాగే మాజీ ఎమ్మెల్యే రవి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం చేసిన కృషి చిరస్వన నియం అన్నారు. అలాగే తవణం పల్లి మాజీ ఎం. పి పి రవి ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆలాగే మోతుకూరు జగపతి మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. అనంతరం 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



**బడుగు జీవుల పాలిట మూర్తిభవించిన కారుణ్యమూర్తి**

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ . సంజీవయ్య

సూళ్లూరుపేట సూర్య మేజర్ న్యూస్...భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని సూళ్లూరుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వైసిపి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడా. బీ.ఆర్.అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాప్రతినిధులు, వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలుతో కలసి భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే సంజీవయ్య .. అందరికి కేక్ తినిపించి, భీమ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసి.... జై భీమ్ అంటూ నినాదాలు చేశారు.ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన మన భారతదేశం లౌకిక వాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించగలుగుతుందంటే దానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే గట్టి పునాది అని అన్నారు. సాంఘిక సమానత్వం కోసం, అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలన కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు. దేశపురోగమానికి బాటలు వేసిన ధీశాలి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.అలాంటి గొప్ప మహోన్నతుల ఆశయాల సాధన దిశగా నేడు ఆంధ్రప్రదేశ్ లో



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట మండలం ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ కలత్తూరు శేఖర్ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ జెట్టి వేణు యాదవ్, రాష్ట్ర పూసల బలిజి కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకుల ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పోలూరు పద్మా మిల్టన్, చిన్ని సత్యనారాయణ, జెసిఎస్ కన్వీనర్ అయిత శ్రీధర్, కౌన్సిలర్లు మీజూరు రామకృష్ణారెడ్డి, కొండూరు జనార్ధన్, రాజా,ముని, మహేష్, నాయకులు పర్వత రెడ్డి ప్రభాకర్ రెడ్డి, వాకాటి బాబు రెడ్డి, పాల మురళి, కాకి శ్రీరామ మూర్తి, దొర రెడ్డి, రాఘవలు,సురేష్,సుధీర్, శివ కుమార్,ఫయాజ్, రియాజ్ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

## టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** రాజ్యాంగమనే శక్తితో సామాజిక, ఆర్థిక, రాజకీయ స్వరూపాలనే మార్పు చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని మాజీ ఎమ్మెల్యే తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అ న్నారు.అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడనిపేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అంబేద్కర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ నాయకులతో కార్యకర్తలతో మహిళలతోకలిసినివాళులర్పించారు. గూడూరు పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డా క్టర్ పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అం బేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం పార్టీ కార్యాలయం నందు జన్మదిన వేడుకలను నియోజకవర్గం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో కలసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూబడుగు బాబా సాహెబ్ రూపొందించిన రాజ్యాంగం దేశానికి రక్షణ కవచం వంటిద న్నారు. ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్య వ్యవస్థలను స్థాపించడంలో అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు.బలహీన వర్గాల అభ్యునతి కోసం పాటు పడిన మహా నేత అంబేద్కర్ అన్నారు.ఆర్థిక వేత్తగా, ప్రొఫెసర్గా, లాయర్గా, రాజ్యా ంగ నిర్మాతగా ఇలాఎన్నోసేవలు అందించానన్నారు.దీన జనులు, దళితుల హక్కుల కోసం పోరాడిన మహానేత అంబేద్కర్ అన్నారు.ఉన్నత చదువులతో ప్రతి ఒక్కరూ ఎదగాలన్నది అంబేద్కర్ ఆశయం అన్నారు.ప్రజలందరూ బాగుపడాలి, ప్రతివర్గానికిఅవకాశాలురావాలని,చదువులో, ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో అందరికీ సమాన అవకాశాలు రావాలని రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు ఇపుడు ఈ రాష్ట్రంలో వారు రచించిన రాజ్యాంగం అమలు కావడం లేదు వేరే రాజ్యాంగం అమలు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు,బిల్లు చెంచురామయ్య,గుండాల లీలావతి,గుండాల బారతి, ఎండి.అబ్దుల్ రహీమ్,ఏసుపాక పెంచలయ్య,పల్లి కోటేశ్వరరావు,కుంచం మల్లికార్జున్,పిట్టి నాగరాజు,అమరయ్య నాయుడు, ఎస్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఆన్న పై దాడి బాధాకరం..

**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.**

పట్టణంలోని సనత్ నగర్ లో జరిగిన పత్రికా సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ జగ న్ మోహన్ రెడ్డి మీద ప్రజలకున్న ఆదరణ ను చూసి ఓర్వలేని కిరాతకులు ని న్నటి దినం బెజవాడ లో బస్సు యాత్ర లో వున్న జగన్ మోహన్ రెడ్డి మీద కా వాలనే ఉద్దేశపూ ర్వకంగాభౌతిక దాడులు చేశారు. అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం నుండి బయట పడ్డారు ఈ విధమైన గూండా రాజకీయం భౌతిక దాడులు మంచి పద్ధతి కాదని అన్నారు ప్రజల్లో అభిమానాన్ని సంపాదించాలి హూన్దా రాజకీ యాలు చేయాలి అంతే కానీ ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తే ప్రజలు క్షమిం చారు పైన దేవుడు చూస్తున్నాడు జాగ్రత్త అన్నింటికీ సమాధానం చెప్పే రోజు ఒకటుందని గుర్తుపెట్టుకొని మంచిగా రాజకీయాలు చేయాలి అని లేని పక్షంలో రాష్ట్రం మొత్తం జగనన్న అభిమానుల వున్నాం జాగ్రత్త అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్, బాబు, జహీర్, అల్తాఫ్,రఫీ,మస్తాన్, అర్షద్,జలీల్,ఇమ్రాన్,సమద్,పండు పాల్గొన్నారు.

## జననేత జగనన్నపై దాడి హేయమైన చర్య

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...నవరత్నాల సృష్టి కర్త, ప్రజా సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డిపై దాడి హేయమైన చర్య అని వైఎస్ఆర్సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర నేత మల్లారపు మధు, దూదేకుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు డాక్టర్ మస్తానమ్మ తెలిపారు. ఆదివారం ఓ ప్రవేటు హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా సంక్షేమ పాలనాధీక్షుడు జగన్మోహన్ రెడ్డి ప్రజాక్షేత్రంలో చేపట్టిన సిద్ధం సభకు హోరెత్తుతున్న జన ప్రవాహాన్ని చూసి ఓర్వలేని ప్రతిపక్ష నేతలు ఓటమి భయంతో దుర్మార్గపు దుశ్చర్యలకు పాల్పడడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అధికారం కోసం ఎంతటి పనికైనా తెగించే అరాచక రాక్షసుడు 'చంద్రబాబు అని దుయ్యబట్టారు. గతంలో అధికారం కోసం తన మామ ఎన్టీఆర్పై చెప్పులు దాడి చేయించిన చంద్రబాబు నేడు అధికార దాహంతో కార్యకర్తలను రెచ్చగొడుతూ జగన్ పై దాడులకు ఉసికొల్పుతున్నాడని విమర్శించారు. జగన్మోహన్రెడ్డిపై దాడి సంఘటనపై తక్షణ చర్యలు తీసుకొని దాడికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుట్ర రాజకీయాలకు తెరలేపే చంద్రబాబు ప్రజా గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ



సమావేశంలో బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర. దూదేకుల సంక్షేమ సంఘం తిరుపతి నగర కార్యదర్శి ఆర్. షరీఫ్, నాగూరినాగయ్య పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ సంయుక్తంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూప కర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ సిద్ధాంతం తో సమాజంలో అన్ని కులాల ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అభివృద్ధి కావాలని మందకృష్ణ మాదిగ గత30 సంవత్సరాలు గా నిరంతరం పోరాటం చేస్తున్నారని ఇంతటి గొప్ప ఉద్యమాన్ని గుర్తించి తెలియజేశారు. డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు. అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందన్నారు. అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉందని దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన. ఆయన అన్నారు. కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయిందన్నారు. ఈ ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా రూరల్ నాయకులు జ్ఞాన శేఖర్ మాదిగ, నరేష్ వడ్డెర , దామినేటి నాగరాజు మాదిగ, గడ్డం లక్ష్మీయ్య మాదిగ, పూణిపాక వెంకటేష్ మాదిగ, గడ్డం చంగల్ రాయులు మాదిగ, పనబాకం హరి మాదిగ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుల రోడ్డుపై నిరసన



**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక పద్మశ్రీ సర్కిల్ వద్ద ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండి సుధా, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బి ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కొద్దిసేపు రోడ్డుపై వైసిపి నాయకులు నిరసన చేపట్టారు. చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అక్కడకు పోలీసులు చేరుకొని వారిని ప్రక్కకు వెళ్ళమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే ఎస్ జాఫర్, రహీమ్ ఖాన్, శ్యాంసుందర్ రాజ్, నాగరాజ్, ముజ్జు, శ్యామ్, శ్రీనివాసులు,రాజశేఖర్ రెడ్డి,రమేష్ రెడ్డి,రవి,హైదర్, క్యూడిఎస్ రాజేష్, నవీన్, సుబ్రహ్మణ్యం,కమల్, రఘునాథ్,సుందరేశ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిపై దాడి అమానుషం

**తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎస్ కె అబ్దుల్ రెహమాన్**



**చిట్టమూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై దాడి అమానుషమని, దుర్మార్గపు చర్యను తీవ్రంగా ఖండిస్తూ బాధ్యులె వరైనా కఠినంగా శిక్షించాలని తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎస్ కె అబ్దుల్ రెహమాన్ పేర్కొ న్నారు. బస్సు యాత్రకు వస్తున్న స్పందన చూసి ప్రతిపక్షాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడంతో కుట్రపూరితంగా జగన్‌పై జరిగిన దాడి హేయమైన చర్య అన్నారు.దాడిపై సమగ్ర విచారణ జరిపి,త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు.

## చిట్టమూరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను చిట్టమూరులో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మండలంలోని సోమసముద్రం అగ్రహారం, చిట్టమూరు, ఎల్లసిరి, యాకసిరి పలు గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు స్థానిక అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. సోమసముద్రం అగ్రహారం యువత ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని కొత్తగుంట వరకు తప్పెట్లు, తాళాలతో ఊరేగించారు. కొత్తగుంటలో భారీ కేక్ ను కట్ చేసి పంచి పెట్టారు. మండల పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డి ఎం మనోహర్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ కే జనార్ధన్ లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.అరవపాలెం శ్రీ సన్నారెడ్డి బాలకృష్ణారెడ్డి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఏ ప్రభావతి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,విద్యార్థులకు అంబేద్కర్ మార్గదర్శకుడని కొనియాడారు.గొట్టిపల్లి రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ పూండ్ల రవీంద్రయ్య ఆధ్వర్యంలో గన్నంగిదిబ్బలో అంబేద్కర్ జయంతి వేడుకలను భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో అన్నదాన,సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు.





## ప్రజా అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** ప్రజా అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు దగ్గల సురేంద్రబాబు ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత "డా" బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణంపాత బస్టాండు నందు గల "డా" బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలిని వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు "డా" భీమ్‌రావ్ అంబేద్కర్ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు. నేడు ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన దేశానికి అందించిన విలువైన సేవలను స్మరించుకుంటోంది. గూడూరు వైఎస్ఆర్సిపి నాయకులు, గునకల దామోదర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా పేరుగాంచిన అంబేద్కర్ భారతమాత కన్న బిడ్డలలో సుప్రసిద్ధుడు. అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో పుట్టి, తన ప్రజ్ఞా వైభవాలతో, స్వయం కృషితో, అత్యుత్తమ స్థానాన్ని అలంకరించిన మహామనీషి, గొప్ప మానవతావాది, మహోన్నత విద్యావేత్త, మేధావి, తాత్త్వికుడు, గొప్ప దేశభక్తుడు. ప్రపంచ రాజ్యాంగ చరిత్రలన్నింటినీ ఆవలోకించి, భారతదేశమునకు అత్యుత్తమంగా రాజ్యాంగ చరిత్రను రచించిన మహనీయుడు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం చాలా ఆనందంగా ఉంది ఈ అవకాశం ఇచ్చిన బొమ్మ శ్రీనివాసులకి బాబన్నకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి తిరుపతి జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బట్టా గోపి యాదవ్ వైఎస్ఆర్సిపి నాయకులు అన్నం మురళి గౌడ్ , ప్రసాద్ గౌడ్, పెంచల గౌడ్, దాసరి భాస్కర్, గుద్దేటి విజయకుమార్, సయ్యద్ భాష, వైయస్సార్సీపి గూడూరు టౌన్ మీడియా కన్వీనర్ సుశాంత్ భూషణ్ (చందు) దుగ్గన వినోద్ కుమార్, సూర్య గౌడ్,దగ్గోలు పృధ్వి, చిరంజీవి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## సత్తు మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** స్థానిక బస్టాండ్ కోదలి నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కరణం ఇమ్మత్ తెలుగుదేశం పార్టీ బీసీ రాష్ట్ర సాధికార సమితి సభ్యులు సత్తు మధుసూదన్ యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు మహేష్ రాయల్ నాదెళ్ల ప్రసాద్ ముని సుబ్బయ్య గంగులయ్య జ్ఞాన శేఖర్ బాలరాజులు నాగేంద్ర కుమార్ మధు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కరణం ఇమ్మత్ మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ మానవ సమాజ నిర్మాణం కోసం తన మేధో శక్తిని దార పోసిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు అంబేద్కర్ ఆశ ఈ సాధన కోసం ప్రజలందరూ కృషి చేయాలని తెలిపారు ఇప్పుడున్న వైకాపా ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని మరిచి పులివెందుల రాజ్యాంగాన్ని అమ్ములు పరిచి ప్రజాస్వామ్యాన్ని మంట కలిపారని తెలిపారు కావున ప్రజలందరూ ప్రజాస్వామ్యవాదులు మేధావులు యువతీ యువకులు అందరూ నడుంబిగించి రాబోయేసార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించుకుని నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవలసిందిగా పిలుపునిచ్చారు.



# అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి

### - ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ ఎన్వీఎస్ సుబ్బరాజు

**తిరుపతి అర్బన్, మేజర్ న్యూస్:** అణగారిన వర్గాల అభ్యున్నతికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కృషి చేశారని ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్, హెచ్‌ఆర్డి) ఎన్వీఎస్ సుబ్బరాజు కోరారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ సుబ్బరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల్లో అత్యున్నత రాజ్యాంగంగా నిలిచిందని కొనియాడారు. సమాజంలో వివక్షను పారద్రోలేందుకు అంబేద్కర్ పోరాటం సాగించారన్నారు.సంస్థ ఉద్యోగులందరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు పి.అయూబ్ ఖాన్, కె. గురవయ్య,వై. లక్ష్మీనరసయ్య, జనరల్ మేనేజర్లు ఆదిశేషయ్య, మురళి,చంద్రశేఖర్ రెడ్డి, సురేంద్ర రావు,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. కార్మికులకు దుస్తుల వితరణ ఎపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎపిఎస్ ఇబి ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఎన్వీఎస్ సుబ్బరాజు చేతుల మీదుగా కార్పొరేట్ కార్యాలయంలో పనిచేసే సెక్యూరిటీ గార్డులు, పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి.జయరామ్, అదనపు కార్యదర్శి పి. మురళి, ప్రాంతీయ కార్యదర్శి ఐ. సుబ్రమణ్యం,ప్రాంతీయ అధ్యక్షుడు జనార్దన్ రావు, కార్పొరేట్ ఆఫీస్ యూనిట్ కార్యదర్శి జి. అంజనప్ప, డివిజనల్ కార్యదర్శి అభినయ్ తదితరులు పాల్గొన్నారు.



## జగన్‌పై దాడిని ఖండించిన వైసీపీ శ్రేణులు

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** ప్రజాక్షేత్రంలో జగనన్నను ఎదుర్కొలేకే ఇలాంటి దాడులు చేపట్టారని వైసీపీ వరదయ్యపాలెం మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంతి, వైసీపీ అధినేత వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిపై దాడికి నిరసనగా వరదయ్యపాలెంలో ధర్నా నిర్వహించి, దాడిని వైసీపీ శ్రేణులు ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు హెయమైన చర్యగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలం వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.



## జగన్ ఆరోగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం బాలగుంట వద్ద బెతేల్ షారోన్ చర్చి రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కలెక్టర్, పోలీస్, మరియు ఇతర అధికారుల కొరకు వారి మీద ఎటు వంటి దాడులు జరగకుండా ప్రత్యేక ప్రార్థనలు. ఆశీర్వాదం, సంఘ విశ్వాసులు కొవ్వొతులతో దేవునికి ప్రార్థనలు చేసారు.

## సీఎం జగన్‌పై దాడిని ఖండిస్తూ ఎమ్మెల్యే బియ్యపు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై జరిగిన రాయి దాడిని ఖండిస్తూ శ్రీకాళ హస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను వెదురు కుప్పం మండలంలో ఆదివారం అత్యంత వైభ వంగా జరుపుకున్నారు. వైఎస్ఆర్సిపి నాయ కులు, తెలుగుదేశం పార్టీ నాయకులు విడివి డిగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పలువురు బహుజన సమాజ్ పార్టీ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని వారు నినాదాలు చేశారు. పెద్ద ఎత్తున యువకులు బాణ సంచాలు కాల్చి జయంతి వేడుకలను జరుపుకున్నారు.

## బలిజల ఆత్మీయ సమావేశానికి తరలి వెళ్లిన సంఘం సభ్యులు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** చిత్తూరులో జరిగిన బలిజ ఆత్మీయ సమావేశానికి పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు తరలి వెళ్లా రు. ఈ కార్యక్రమానికి విజయవాడ వంగవీటి రంగా తనయుడు వంగవీటి రాధా ను మర్యా దపూర్వకంగా బలిజ సంఘం సభ్యులైన కాపునాడు అధ్యక్షులు రమేష్, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ అమ్ములు, డైరెక్టర్ కోటీశ్వరులు, ఆయనకు సేవ కప్పి పూల బొకే అందించి సన్మానించారు.

## ఇంటర్ ఫలితాల్లో ఏపీఆర్జేసీ విద్యార్థి లీలాకృష్ణ ప్రతిభ...



**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కె.వి పల్లి మండలం గారంపల్లి, ఏపీఆర్జేసీలో చదువుతున్న విద్యార్థి వీరసాని లీలా కృష్ణ, తిరుపతి జిల్లా, పాకాల మండలం, లింగనపల్లి గ్రామానికి చెందిన అతను ఎంపీసీ సబ్జెక్టులో ఏ గ్రేడ్‌తో 1000 మార్కులకు 933 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా లీలా కృష్ణను గ్రామస్తులు, బంధువులు, పలువురు అభినందించారు. లీలా కృష్ణ తల్లి శిరీష గృహిణి కాగా, తండ్రి ఉమాపతి సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతిలో ర్యాలీ,అన్నదానం



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగనిర్మాత డా బీఆర్ అంబేద్కర్ చరిత్రలో తిరుగులేని యుగ పురుషుడని మాజీ సర్పంచ్, అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిన్నా చెల్లయ్య అన్నారు. వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద అంబేద్కర్ జయంతిని వేడుకగా జరిగింది.ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కేకు కోసి పంచి పెట్టారు.పలువురు వక్తలు ప్రసంగించారు, అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచులు వేణు,సంఘ ప్రతినిధులు బందిల సురేష్, గంగాధరం,కిషోర్‌ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బందిల కుమార్, వెంకటేశ్వర్లు(బ్యాంకు), ముద్దుకృష్ణ, జగన్నాథం, చిన్నయ్య, శ్యామ్ సుందర్, సీసీఆర్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుత్తి త్యాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధం



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** అవినీతి, అక్రమ పాలనతో నిండిపోయిన వైసిపి ప్రభుత్వాన్ని తరిమిట్టడానికి ప్రజలు అంతా సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే, తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం గూడూరు మండలం కొమ్మనేటూరు మాజీ సర్పంచ్ మాతంగి పొండయ్య ఆధ్వర్యంలో 150 కుటుంబాల వైసిపి వారిని గూడూరు పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం వారి సదరంగా ఆహ్వానించి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డిని ఎప్పుడు గద్దె దించి రాష్ట్రాన్ని బాగుచేసుకుందామా అని ప్రజలు చూస్తున్నారని అన్నారు. రాబోయే టీడీపీ జనసేన బీజేపీఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఎన్నికలను ఏర్పాటు చేసింది, రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపిస్తుంది. రాష్ట్ర ప్రజల టిడిపి జనసేన, బిజెపి కూటమికి అండగా నిలబడాలని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాని తరిమి కొట్టడం ఖాయమని రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు..నియోజకవర్గ అభ్యర్థి వైసిపి నుండి వార్డు మెంబర్లు చాట్ల మస్తాన్, నల్లి వెంకటరమణమ్మ,మాజీ వార్డు మెంబర్ పట్టపు చిన అంకయ్య , ఓజిలి సుబ్బారాయుడు, శ్రీపతి తిరుపతి, పరుశురాం, సుధాకర్, పెంచలయ్య, రమణయ్య, వినోద్, నాగయ్య, శ్రీను, వెంకటసుబ్బయ్య, మునిరత్నం, రామ్మోహన్, సుబ్బమ్మ, శ్రావణి, కోటమ్మ, చెంచమ్మ, పూజిత తదితరులను కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు, సురేష్ రెడ్డి, ముమ్మడి అమరేంద్ర, మల్లికార్జున్ నాయుడు,గుండాల లీలావతి, పిట్టి నాగరాజు, దామోదర్, వీర రాఘవులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంజీవన్న విజయమే నా లక్ష్యం : పగడాల శివ సాయి ప్రదీప్

**నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించాలన్న నా లక్ష్యం అని పగడాల శివ సాయి ప్రదీప్ తెలిపారు. ఆదివారం నాయుడుపేటలోని తన నివాసంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా సంజీవయ్య మాట్లాడుతూ శివ సాయి ప్రదీప్ చిన్న వయ సులోనే ఆధ్యాత్మికంగా ప్రజాసేవలో అందరి మన్ననలు పొందుతున్న మంచి వ్యక్తి నాకు తమ్ముడు లాంటివాడు ఆప్యాయంగా పలకరించి



అందరితో మమేకమై అందరిని పొందుతున్న వ్యక్తి అన్నారు. నేడు వైఎస్ఆర్సిపి విజయానికి అడుగులు వేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో నేను అభ్యర్థిగా ఉన్నానే తప్ప ఈ రాష్ట్రంలో 175 స్థానాలలో అభ్యర్థి ఒకే ఒక వ్యక్తి మా నాయకుడు వైయస్ జగన్ అన్న అని ఆయన తెలిపారు. అనంతరం వైసిపి నాయ కులు ప్రదీప్ ని పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు. ఆయనతోపాటు సుమారు 300 మందిని తెలుగుదేశం పార్టీ నుండి వైసీపీలో చేర్చడం జరిగింది. వారందరికీ వైసీపీ కండువాళ్ళతో పార్టీలోకి సాధనంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వైసీపీ నాయకులు. ఈ కార్యక్రమంలో వేనాటి రామచంద్రారెడ్డి. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక. నెల్లూరు ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి. వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి. మండల కన్వీనర్ తమ్మిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి. ఏఎంసీ చైర్మన్ తంబి రెడ్డి జనార్దన్ రెడ్డి. ఎన్ డి సి సి బి మాజీ డైరెక్టర్ కల్కి మాధవరెడ్డి. మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి. ఓట్టూరు కిషోర్ యాదవ్ చదలవాడ కుమార్. సంజీవ న్న యువసేన అధ్యక్షుడు పొట్లపూడి రాజేష్ కౌన్సిలర్ ధారా రవి. పాలేటి నాగార్జున. షేక్ షబ్బీర్. వెంకటేశ్వర్లు. జిలాని భాష. తోపాటు కౌన్సిలర్లు నాయకులు భారీగా పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని నాయుడుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో సులూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బీ.ఆర్.అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాప్రతినిధులు, వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలుతో ఎమ్మెల్యే సంజీవయ్య అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించారు. అనంతరం భీమ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసి.... జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన మన భారతదేశం లౌకిక వాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించగలుగుతుందంటే దానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే గట్టి పునాది అని అన్నారు. సాంఘిక సమానత్వం కోసం, అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలన కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు. దేశపురోగమానికి బాటలు వేసిన ధీశాలి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అలాంటి గొప్ప మహోన్నతుల ఆశయాల సాధన దిశగా నేడు ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ పై తెలుగుదేశం నాయకులు హత్యాయత్నానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలకు మేలు చేసే ముఖ్యమంత్రి ఈ దేశంలోనే ఎవరైనా ఉన్నారంటే అది మా జగనన్న అన్నారు. జగనన్న బస్సు యాత్ర లో ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక జగనన్న పై రాళ్లు వేయించడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగనన్న



ఒక వ్యక్తి కాదు జగనన్న ఒక ప్రజాశక్తి అని ప్రజల దీవెనలు ఉన్నంతవరకు జగనన్నను ఎవరు ఏమి చేయలేరని ఆయన స్పష్టం చేశారు. తలపై తీవ్రంగా గాయాలు పాలైన జగనన్నను మరో డ్రామా వేస్తున్నాడని ప్రతిపక్షాలు నీచంగా వ్యవహరించడం తీవ్రంగా ఖండిం చారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యరెడ్డి. నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబి జనార్దన్ రెడ్డి. మాజీ ఏఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. మాజీ ఎన్ టి సి బి డైరెక్టర్ కలిపి మాధవరెడ్డి. వైసిపి సచివాలయ కన్వీనర్ ఒట్టురు కిషోర్ యాదవ్. నాయుడుపేట మండల అధ్యక్షురాలు కురు గొండ్ల ధనలక్ష్మి. సచివాలయ కన్వీనర్ చదలవాడ కుమార్. సంజీవన్న యువసేన అధ్యక్షుడు పొట్లపూడి రాజేష్. మున్సిపల్ వైస్ చైర్మన్ జల దంకి వెంకటకృష్ణారెడ్డి. మున్సిపల్ కౌన్సిలర్లు. పాపా రెడ్డి చంద్రారెడ్డి. షేక్ షబ్బీర్. ధారా రవి. పాలేటి నాగార్జున. సరిత. అశోక్. వైసిపి కార్యకర్త శాంత కుమార్. ఒజిలి మండల కన్వీనర్ హరి రెడ్డి. ముస్లిం మైనారిటీ తిరుపతి జిల్లా సెక్రెటరీ షేక్ జిలాని భాష. ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కటకం జయరామయ్య. వైసీపీ కార్యకర్త స్టాలిన్. షేక్ ఇస్మా యిల్. షేక్ రహంతుల్లా. షేక్ రఫీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

## టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు



**పుత్తూరు, మేజర్ న్యూస్:** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేసి ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుద్దామని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతు గుంట విజయ్ బాబు పిలుపుని చ్చారు. ఆదివారం పుత్తూరు పట్టణం లోని అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ తరుపున పెద్దయెత్తున పూలమాలలు వేసి 133 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుపరుస్తా వుందని జూన్ 4వ తేదీన 160సీట్లతో టీడీపీ అధికారంలోకి వచ్చి ఆరోజు నుంచి అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలోరవినాయుడు,సుమన్ నాయుడు, ధనపాల్, చంద్రాయాదవ్, ఆరవ ప్రకాష్, రవియాదవ్, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవా లని, ప్రధానంగా క్రికెట్ పట్ల కుర్రాళ్లు విశేష ఆదరణ చూపుతున్నారని ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చంద్రగిరి మండలం ఐతేపల్లి గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఆయన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఐతేపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన యువకులు ఉత్సాహ భరితంగా క్రికెట్ ఆడి తమ ప్రతిభను కనబరిచారన్నారు. ప్రతిభ చూపిన క్రీడాకారులు భవిష్యత్తులో కూడా మరింత శ్రద్ధతో ఆటలు ఆడి నైపుణ్యతను చాటుకోవాలన్నారు. ఓటమి చెందిన క్రికెట్ జట్లు విజయం కోసం ప్రయత్నం చేస్తూ ముందుకు సాగాలన్నారు. క్రీడల వల్ల మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగియుండి విజయం దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కోట,మేజర్ న్యూస్:** కోట మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం టిడిపి నాయకులు గండవరం సుష్మా రెడ్డి, మురళి, ఎన్నమాల అనూక్, తూపిల్లి రాధాకృష్ణారెడ్డి, తీగల సురేష్ బాబు, మర్రి అనిల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలలు వేసి కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి ,దళిత బాంధవుడు, డాక్టర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం దేశానికి మాకు చాలా గర్వంగా ఉందన్నారు. అనంతరం బి టి ఏ నాయకులు నాగరాజు, వెంకట రమణయ్య, రాజేంద్ర బాబు, రమణయ్య,పలు ఉపాధ్యాయ సంఘాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిజెపి నాయకులు పనపాక కోటేశ్వరరావు,సారంగం రమేష్ బాబు ,సాయి ,అంబరీష ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ దళిత సంఘ నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల నాయకులు బందెల రంగనాథ్, మేజూరు మల్లికార్జునరావు, దాసరి సుందరం, అశోక్ కాంప్లె, సుబ్బారావు, మర్రి పో లయ్య మిజూరు మాధవ్, పంత్రంగం వసంత్ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# ప్రచారానికి బయలుదేరిన వైసీపీ నాయకులు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని వైసీపీ నాయకులు భారీ ఎత్తున సూళ్లూరుపేట వైసిపి ప్రచారానికి బయలుదేరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ఇంటింటా ప్రచార కార్యక్రమం సూళ్లూరుపేట పట్టణంలో నిర్వహిస్తున్న సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని సుమారు 100 మందికి పైగా భారీ ఎత్తున వైసీపీ నాయకులు సూళ్లూరుపేట వైసిపి ప్రచారానికి బయలుదేరారు. ఈ సందర్భంగా కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజవర్గంలో వైసిపి గాలి వీస్తుందని, ముచ్చటిగా మూడోసారి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిరివేటి సంజీవయ్యను గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకొని ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, జేసీఎస్ కన్వీనర్ రఘునాయుడు, చిల్లకూరు సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి, నాయకులు ఎల్లు మోహన్ అట్ల గోపాల్, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే రాష్ట్ర, దేశాభివృద్ధి : పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**సత్యవేడు, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా,సత్యవేడు నియోజకవర్గం, సత్యవేడులో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షురాలు షర్మిల న్యాయ యాత్ర సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రత్యేక హోదా,ఆంధ్రకి పరిశ్రమలు తీసుకోవాస్తామని పేర్కొన్నారు.మద్యపానం నిషేధం ఎక్కడ అని ప్రశ్నించారు.నేడు టిడిపి,వైకాపా,పార్టీలు ప్రత్యేక హోదాను తీసుకురాకుండా, బీజేపీకి తొత్తులుగా వ్యవహరిస్తుందని,ఈ పర్యాయం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని,తమ నాయకుడు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ అధికారంలోకి వచ్చిన వెంటనే,మొదటి సంతకం ప్రత్యేక హోదా మీద పెట్టి, ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా కల్పిస్తామన్నారు.ఇక అనేక సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుపోతామని తెలియజేశారు,ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి దిశగా తీసుకుపోవాలంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కాబట్టి ఈ పర్యాయం ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు.స్థానికంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బాలాగురువంబాబుని నియోజకవర్గంలోని ప్రజలు ఆశీర్వదించి,అఖండ మెజార్టీ చేకూర్చాలని కోరారు.ఈ యాత్రలో కాంగ్రెస్ జండ్దలు ఊపి స్థానికులు కొందరు ఉత్సాహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్నపై దాడి చేయడం హేయమైన చర్య : మంత్రి ఆర్కేరోజా



**పుత్తూరు, మేజర్ న్యూస్:** బస్సుయాత్రకు తండోపతండాలుగా జనం వస్తుండటం చూసి తట్టుకోలేక చంద్రబాబు కడుపుమంటే జగనన్నపై దాడికి కారణమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా ఆరోపించారు. ఆదివారం పుత్తూరు అంబేద్కర్ సర్కిల్ వద్ద జగనన్నపై దాడిని ఖండిస్తూ నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్డుపై బైటాయించి ఆమె నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడ నడిబొడ్డలో చంద్రబాబు నాయుడు తన పచ్చ రౌడీ మూకలతో జగనన్నపై దాడిచేయించడంపై రాష్ట్ర మంతా షాక్‌కు గురైందన్నారు. తాము అభిమానించే నాయకునిపై జరిగిన దాడిని తట్టుకోలేక పేదవారు కన్నీరు పెడుతున్నారన్నారు. జగనన్నతో పోరాడటానికి అన్ని పార్టీలను కలుపుకువచ్చినా, స్వంత కుటుంబంలో చిచ్చుపెట్టినా ఫలితం లేకపోవడం జన్యాధరణ అణువంతైనా తగ్గకపోవడం చూసి చంద్రబాబు కూటమి ప్రెస్టేషన్‌కు వెళ్లిపోతోందన్నారు. చంద్రబాబు అధికారదాహం నాడు కోడికత్తితో దాడిచేయిస్తే.. నేడు హత్యాయత్నానికి ఒడికట్టిందన్నారు. ఎలాగూ జగన్‌మోహన్ రెడ్డిని ఎదుర్కోలేం మనిషినే లేకుండా చేసి అధికారంలకి రావాన్న కుతంత్రమే దాడికి కారణమన్నారు. జగనన్న రక్తం కళ్లచూసి ప్రజాగ్రహానికి గురయ్యారన్నారు. మీకు రాష్ట్ర ప్రజలు గట్టిగా బుద్దిచెబుతారన్నారు. వారు ఓటుతో కొట్టే దెబ్బకు మీ రక్తం గడ్డకట్టిపోవడం ఖాయమన్నారు. పండ్లిచ్చే చెట్టుకే రాతిదెబ్బలు అన్నచందాన మంచి పాలన అందిస్తున్నందునే జగనన్నపై ఇన్ని దాడులు జరుగుతోందన్నారు. ఆయన పాలనను తప్పుగా చెప్పడం, వ్యక్తిత్వాన్ని తప్పుబట్టడం, నేడు దాడి చేయడం అన్నీ ఇందులో భాగమే అన్నారు. చంద్రబాబుకు ఎవరినీ ప్రత్యక్షంగా ఎదుర్కునే దమ్ము, ధైర్యం లేదని వెన్నుపోటే ఆయన ఆయుధమన్నారు. నాడు ఎన్టీరామారావుకు వెన్నుపోటు పొడిస్తే.. నేడు వెనకనుంచి జగనన్నపై హత్యాయత్నానికి ఒడిగటాటరన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయం

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయమని గూడూరు అర్బన్ మండల అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ మున్సిపాలిటీ బిల్డింగ్స్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి గూడూర్ టౌన్ బిజెపి అధ్యక్షులు ఆరికట్ల



బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అర్బన్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ భారత జాతికి దిక్సూచికగా నిలిచి, కోట్లాదిమంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత, పాలనా దక్షుడు, అపర మేధావి, ఆర్థిక నిపుణుడు, అణగారిన జాతులకు వెలుగు తెచ్చిన వేగుచుక్క డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు, జిల్లా కార్యదర్శి బిందు మహేశ్వర్ రెడ్డి, టౌన్ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, రాష్ట్రయువమోర్చా అధికార ప్రతినిధి మనోజ్ కుమార్, నియోజకవర్గ నరేంద్ర, టౌన్ ఉపాధ్యక్షులు, ఐ సురేష్ బాబు, జి వి నాయుడు, మైనారిటీ మోర్చా అధ్యక్షులు.. ఎస్కే మీరా సాహెబ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కటికల సురేష్, మధిర సునీల్ కుమార్, టౌన్ కార్యదర్శులు. కే భార్గవ్, గుంజి ప్రేమ సుందర్, వై చిట్టి, టౌన్ యువ మోర్చా అధ్యక్షులు శంకర్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తి బాబాసాహెబ్ అంబేద్కర్



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఘనంగా నివాళులు అర్పిం చడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని, ప్రజా స్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జనసేనపార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం గూడూరు జనసేన పార్టీ కార్యా లయంలో అంబేద్కర్ చిత్రపటానికి, అలాగే చిల్లకూరులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయవేత్తగా సామాజిక సంస్క ర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచి పోయే మహనీయుడు అంబేద్కరని, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసినయోధుడు అంబేద్కరన్నారు. అంబేద్కర్‌కి నిజమైన నివాళి ఆయనఆలోచనలను ఆచరించడమేన న్నారు. కులం,మతం,ప్రాంతం భాషతో సంబంధము లేకుండా ప్రతి ఒక్కరూ రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయి అంటే అది ఆయన చలవేనన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చంద్రనీల్, మోహన్, సాయి, తిరుపాలు , సురేష్, గిరి,యశ్వంత్, పెంచలయ్య, దావుద్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం తిరుపతిలో అత్యంత వేడుకగా జరిగాయి. ఈమేరకు ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రత్యేకంగా పూలతో ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాలు,
కుల సంఘాల నేతలు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ మేధాశక్తిని, సామాజిక సేవలను కొనియాడారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తిరుపతి నగర పాలక సంస్థ కమిషన్ అదితి సింగ్ తో కలిసి ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాన హక్కుల రాజ్యాంగం రూప కల్పన శిల్పి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని కొనియాడారు. అపార విజ్ఞానాన్ని సముపార్జనతో ప్రపంచ మేధావికి ఖ్యాతి గడించిన అంబేడ్కర్ ఆశయాలు సూరిదాయకమని అంతటి మహనీయుని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి ప్రధాన కర్తవ్యయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి చెన్నయ్య, సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం అంబేడ్కర్ భవన్ మేనేజ్ మెంట్ కమిటీ, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం చైర్మన్ డాక్టర్ పి.పరమశివన్, అంబేడ్కర్ భవన్ కమిటీ సభ్యులు ఆర్టీన్ బస్టాండ్ వద్దనున్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పరమశివన్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత అయిన అంబేడ్కర్ జయంతిని గల్లి నుంచి డిల్లీ వరకు ప్రతి ఒక్కరు జరుపుకుంటున్నారన్నారు. ప్రపంచమంతా నాలెడ్జిడేగా అరుపుకుంటున్నారని. అంతటి గొప్ప వ్యక్తి వారసులుగా మనం గర్వపడాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భవన్ కమిటీ ప్రతినిధులు ఇంద్రముని, ప్రసాదరావు, సబ్ కమిటీ సభ్యులు రాధాకృష్ణ, ధనశేఖర్, రెడ్డెప్ప, సాధన, బహుజనులు పాల్గొన్నారు. ఏపీ బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పి.నారాయణగౌడ్ ఆధ్వర్యంలో ఎస్వీయూ వద్దనున్న అంబేడ్కర్ విగ్రహాని 'పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఎస్వీయూ పాలక మండలి మాజీ సభ్యుడు, వైఎస్ఆర్సీపీ ఎస్సీ విభాగం నేత మల్లారపు మధు ఆధ్వర్యంలో ఎస్వీయూ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. టీటీడీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘ నేతలు ప్రసాదవు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అఖిల భారత యువజన యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర యాదవ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న అంబేడ్కర్ పూలమాలలు వేసి నివాకులు ఆర్పించారు. ఈ సందర్భంగా అంబడ్కర్ గురించి కొనియాడారు. తిరుపతి టూవీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

**జిల్లా పోలీస్ కార్యాలయంలో.....**

అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ హాజరై అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అంబేడ్కర్ భారతదేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రసంగించారు. దేశంలో అన్ని వెనుకబడిన కులాలు వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా రాజ్యాంగ పితామహుడు అంబేడ్కర్ అని కొనియాడారు. సమసమాజ స్థాపనకు చేసిన విశేష కృషి ఫలితంగా నేటికీ భారత ప్రజలు భారతరత్న బాబాసాహెబ్ డా.అంబేడ్కర్ ను దేవునితో సమానంగా పూజిస్తున్నారన్నారు. అలాగే అదనపు ఎస్పీ ఏఆర్ శ్రీనివాసరావు, డీఎస్పీలు భాస్కర్ రెడ్డి ఎస్బి, రమణయ్య ఏఆర్,ఎస్బి సి.ఐ.శ్రీనివాసులు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, క్యాంపు కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొని, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

## అంబేడ్కర్ జీవితం ఆదర్శనీయం : జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ వెల్లడి

**ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో.**

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పాలిటెక్నిక్, ప్రాంతీయ పరిశోధన స్థానంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్, ప్రాంతీయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ సి రమణ అధ్యక్షతన శాస్త్రవేత్తలు విద్యార్థులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్, కీటక శాస్త్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మోహన్ రెడ్డి, అగ్రోణమీ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణారెడ్డిలు అంబేడ్కర్ జీవన శైలి, అధిరోహించిన పదవులు, భారత రాజ్యాంగాన్ని రచించడం, దళితులు, మహిళలు, సమాజానికి ఆయన చేసిన సేవా, సంస్కరణలు గురించి తెలియజేశారు. విద్యార్థినీ, విద్యార్థులు ఆయన విధానాలను అలవర్చుకొని ఉన్నత స్థాయులను అధిరోహించాలని ఆకాంక్షించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి ప్రిన్సిపల్ డాక్టర్ సి రమణ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ఎ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ఓ ఏ ఎం వెంకటేశ్వర్లు, శాస్త్రవేత్తలు కళాశాల విద్యార్థులు బోధనేతర పాల్గొన్నారు.

**మహిళా వర్సిటీలో అంబేడ్కర్ జయంతి...**

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విసి ప్రొఫెసర్ డి భారతి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విసి భారతి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఔన్నత్యాన్ని కొనియాడారు. ఆ కాలంలోనే స్త్రీల కోసం వారి ఉన్నతి కోసం ఎంతో శ్రమించి ఎన్నో చట్టాలను కూడా రూపొందించారు. రాజ్యాంగ నిర్మాత రూపొందించిన గొప్ప పలు అంశాలను ఆవిడ కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్టర్ డాక్టర్ గీతా వాణి టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎస్వీ యూనివర్సిటీ......**

శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి ముఖ్య అతిథులు పూలమాలు వేసి అంజలి ఘటించారు. అనంతరం యస్వీయూ సెనెట్ హాల్లో జరిగిన సెమినార్ కు అధ్యక్షత వహించిన డీన్ ఆచార్య అప్పారావు మాట్లాడుతూ గౌరవ అంబేడ్కర్ మరాఠా ప్రాంతంలో పుట్టి పెరిగినా, భారతీయుల జీవితాలను అధ్యయనం చేసిన సామాజిక వేత్త అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యస్వీయూ ఉపకులపతి ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ డా? అంబేడ్కర్ ఒక వర్గానికి సంబంధించిన వ్యక్తిగా అంచనా వేయడం సమంజసం కాదని, ఈ రోజు ప్రతి శూద్రుడు కూడా వారిని జీవితాంతం గుర్తుంచుకోవాలన్నారు. బుద్ధిజం చెప్పిన సిద్ధాంతాలను అంబేడ్కర్ పాటించమని చెప్పడం వెనుకవున్న సమాజిక తాత్త్వికతను అర్థం చేసుకోవాలన్నారు. తన లాంటి శూద్రులు ఉపకులపతులు కావడం వెనుక అంబేడ్కర్ కృషి వుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యవక్తగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ మాజీ ఛైర్మన్, ఆచార్య గంటా చక్రపాణి మాట్లాడుతూ డా? అంబేడ్కర్ సమానత్వంతో పాటు స్వేచ్ఛ గురించి మాట్లాడాడని తెలిపారు. అమెరికాలో ఇటీవల ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహం దగ్గర సమాజిక న్యాయ ప్రతిపాదకుడిగా ఆయనను పేర్కొనడాన్ని గుర్తుచేశారు. బరోడ మహారాజు సహకారంతో కొలంబియా విశ్వవిద్యాలయంలో ఒక్క పూట భోజనంతో డాక్టరేట్ డిగ్రీని కూడా ఆరు నెలల మందే పూర్తి చేశారని తెలిపాడు. గైక్వాడ్ మహారాజు సహకారంతో బారెట్లా డిగ్రీ తో పాటు. మరో ఏడు డిగ్రీలు సాధించారన్నారు. నాటి భారతదేశంలో 20% మందికి, కేవలం పురుషులకు మాత్రమే ఓటు హక్కు వుండడాన్ని ప్రశ్నించిన మొదటి వ్యక్తి అని, రాజ్యాంగ నిర్మాణం, ఆర్థిక విషయాలు, రిజర్వ్ బ్యాంక్ ప్రతిపాదన వంటి విషయాల్లో అంబేడ్కర్ దూరదృష్టి మనం గుర్తుంచుకోవాలని తెలిపారు. భారతభాగ్య విధాతగా డా? బి.ఆర్.అంబేడ్కర్ ను అభివర్ణించారు. ఈ కార్యక్రమాన్ని యస్వీయూ పక్షాన ఆచార్య కిశోర్ ఆచార్య బాలాజీ నిర్వహించారు. విశ్వవిద్యాలయం ఆచార్యులు, యస్ డి యస్ మూర్తి, తులసీ రామకృష్ణ రెడ్డి, దామోదరం, సుధాకరయ్య , జయచంద్ర,నాగజ్యోతి , అంజన్ బాబు, గోపినాయక్, అకడమిక్ కన్సల్టెంట్లు ,బోధనేతర సిబ్బంది ,యస్ సి , యస్ టి ,బి సి విద్యార్థి సంఘ నాయకులు మురళి ,చిరంజీవి, నారాయణ పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎస్వీ వైద్య కళాశాలలో..**

ఎస్వీ వైద్య కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 133వ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్ హాజరై అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రపంచంలోనే అతి పెద్ద లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా మనదేశాన్ని తీర్చిదిద్దడంలో అంబేడ్కర్ కృషి ఎనలేనిదన్నారు. అంబేడ్కర్ మహాశయుని ఆశయసాధనకు కృషి చేద్దాంఅని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైద్యులు, వైద్య సిబ్బంది, ఎస్ వి వైద్య కళాశాల ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ గోవింద, సార్జెంట్ విజయకుమార్, అమర్నాథ్ పాల్గొన్నారు.

**హర్యానా గవర్నర్ నివాళి..**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎస్వీ యూనివర్సిటీ వద్ద జరిగిన కార్యక్రమానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ముఖ్యఅతిథిగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాంతారెడ్డి, గుండాల గోపీనాథ్, పెనుబాల చంద్రశేఖర్, జెల్లీ మధుసూదన్, భాస్కర్, విశ్వనాథ్,టి సుబ్రహ్మణ్యం రెడ్డి, దీపక్ యాదవ్, చంద్రబాబు యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్ పాల్గొన్నారు.




